REGD. NO. A. 40 విడి ప్రతి 0-3-0 16-5-58 శుక్రవారం

జమీన్‌రైతు

సంపుటి 30 ⁑ మేనేజింగు ఎడిటరు : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ⁑ సంచిక 20

కౌన్సిల్ 31 స్థానాలకూ కాంగ్రెస్ అభ్యర్థులు!

నెల్లూరుకు పొన్నలూరు వీరరాఘవరెడ్డిగారి నియామకం

స్వతంత్ర అభ్యర్థులు పెల్లేటి వెంకటకృష్ణారెడ్డి, దండిమూడి దశరథరామయ్యా?

ఆంధ్రప్రదేశ్‌లోని 31 స్థానిక సంస్థల స్థానాలలో పూర్తిగా కాంగ్రెస్ అభ్యర్థులను నిల్పుటకు నిర్ణయిస్తూ, అందులో 28 పేర్లను అధ్యక్షులు శ్రీ విడతల రంగారెడ్డిగారు 14 తేది హైదరాబాదులో ప్రకటించారు. తక్కిన మూడు పేర్లు యీ రోజో రేపో ప్రకటన గావచ్చు.

ప్రకటింపబడవలసిన మూడు నెల్లూరు కృష్ణ గుంటూరుజిల్లాల నియోజక వర్గంలో ఒక స్థానం; తెలంగాణాకు సంబంధించినవి రెండుస్థానాలు అయివున్నవి.

నెల్లూరు గుంటూరు కృష్ణ నియోజక వర్గంలోవి అరు సీట్లలో నెల్లూరుకు ఒకటి; గుంటూరు కృష్ణజిల్లాలకు రెండేసి కేటాయించబడినవి. నెల్లూరుజిల్లాకు సంబంధించి శ్రీ పొన్నలూరు వీరరాఘవరెడ్డిగారు కాంగ్రెస్ అభ్యర్థిగా నిర్ణయింపబడ్డారు.

శ్రీ పెల్లేటి వెంకటకృష్ణారెడ్డి, రాపూరు మాజీ శాసనసభ్యుడు, ప్రస్తుతం కృష్ణజిల్లావాసియైన శ్రీ దండిమూడి దశరథరామయ్యాగారలు సంజీవరెడ్డి వ్యతిరేక వర్గం సహాయంతో స్వతంత్రంగా పోటీచేస్తారని తెలుస్తున్నది. కాని దశరథరామయ్యాగారి అభ్యర్థిత్వాన్ని గుంటూరు కృష్ణ జిల్లాలలోని ప్రముఖులు వ్యతిరేకిస్తున్నారని, వారు ఒంగోలు ఛైర్మెన్ శ్రీ సీతయ్యానాయుడుగారి అభ్యర్థిత్వాన్ని కోరుతున్నారని తెలుస్తున్నది. కడకు ఎవరు రంగంలో నిలుస్తారో చూడవలసివున్నది.

ఈ నియోజక వర్గంలో కమ్యూనిస్టులు కొల్లా వెంకయ్య, మానికొండ సూర్యావతిగారలు పోటీచేస్తున్నారు. ఇక స్వతంత్రులు ఎంతమంది వుండేది యీరోజు (16 తేది) సాయంకాలంగాని తెలదు.

—వివరాలు 7-వ పేజీలో



శ్రీ పొన్నలూరు వీరరాఘవరెడ్డి

ఆయనచెప్పారు. ఒకమంత్రి ఒక ప్రోగ్రామ్ వస్తున్నారంటే ఆ జిల్లాలోని అధికార్లంతా, ఆ మంత్రిగారు ఆ జిల్లాను విడి వెళ్ళిపోయే వరకు తమ నిత్య కార్యకలాపాలకు స్వస్తి చెప్పవలసివుంటుంది. మంత్రిగారు వెళ్ళిపోయారు కదా అని తమ నిత్య కర్తవ్య నిర్వహణలో స్థిరపడేసరికి, ఇంకో మంత్రి వస్తారు. ఇలా, ఈ మంత్రులంవచ్చి ఏదో పాకశాల భవనానికో, సినిమాహాలుకో, (ఒక్కొక్కప్పుడు కాఫీహోటలుకుకూడా) ప్రారంభోత్సవం చేస్తారు. ఇందువల్ల జిల్లాలో నిత్య వ్యవహారాల నిర్వహణే స్తంభించిపోతుంది.

ఇలా హఠాత్తుగా వచ్చి వెళ్ళిపోయే బదులు, మూడునాలుగు రోజులు తీరికచేసుకొనివచ్చి జిల్లాలో ముఖ్యమైన అధికారులను, ప్రజాప్రతినిధులను కలుసుకొని, జిల్లా ప్రధాన సమస్యలేమైనావుంటే వాటిని పరిష్కరించే ప్రయత్నం ఏమైనా చేస్తే బాగుంటుందని శాసనసభ్యులు పలువురు చెప్పిన మీదట ఆ

—తరువాత 7 పేజీలో

హైదరాబాద్ లేఖ

★ ★ ★ మా విలేకరి ★ ★ ★

మంత్రులు, అన్నివర్గాలకుచెందిన కాంగ్రెసు నాయకులు దాదాపు అందరూ ఈ వారమంతా ఢిల్లీలోనే మకాంచేసినందున రాష్ట్రరాజధానిలో రాజకీయాలు స్తబ్దంగా వున్నాయి. ఢిల్లీకివెళ్ళని మంత్రులు, నాయకులు పర్యటనలోవున్నారు. నిజానికి శాసనసభా సమావేశం లేనిరోజుల్లో మంత్రులను నగరంలోచూడడం చాలకష్టం. ఉదయంవస్తే సాయంత్రం వెళ్ళిపోతారు. సాయత్రం నగరం చేరుకుంటే మళ్లీ ఉదయమే, రైల్లోనో, కార్లోనో బయల్దేరుతారు. ఒకజిల్లా "టూరు ప్రోగ్రాము" [illegible] మరో "ప్రోగ్రాము" వస్తావుంటుంది. ఈ పర్యటనలవల్ల రాష్ట్రప్రజలకు లాభం కలిగినా కలగకపోయినా, ఈ పర్యటనలను చేసేటందుకువారికిఉ ఓపికనుమాత్రం మెచ్చుకోక తప్పదు.

గత శాసనసభ సమావేశంలో ప్రజాపార్టీకి చెందిన కృష్ణావతారంగారు మంత్రుల పర్యటనలగూర్చి మాట్లాడుతూ వీటిని జనితో పోల్చారు. ఎప్పుడో హఠాత్తుగా రావడం, వ్యవహారాలన్నింటిని స్తంభింపచేసి, చివరికి చిందరవందరగా వదలివెళ్ళిపోవడం, ఈ పర్యటనల్లో మంత్రులు చేసేపని అని

నా ఆనందమును మీరు అనుభవించాలంటే



★

ఫిలాలేస్ సావరిన్ క్వాలిటీ
రాత్-కీ-రాణి
రియల్ వాయిల్

x x x x

మఫత్‌లాల్ ఎక్స్‌ట్రా స్పెషల్
రాజ్-కీ-రాణి
ఫుల్ వాయిల్

x x x x

స్వీడర్‌లాండ్ హైక్వాలిటీ
దిల్-కీ-రాణి
ఫర్‌గూషన్ వాయిల్

★

రాయవరపు
శంకరయ్యా అండ్ సన్సు
EXPERTS IN SILKS
TELEPHONE : 138
ట్రంకురోడ్డు - నెల్లూరు

RATES ARE FIXED PLEASE



సీతా సందర్శనము

(గతసంచిక తరువాయి)

నిస్పృహ, నిరాశాపూరితుడైన ఆంజనేయుడు పుష్పక విమాన ప్రాకారమును దిగ్గి సీతను గానక దుఃఖించుచు వగచుచు ఇట్లు చింతింపదొడంగెను. "నేను రాముని కార్యార్థినై ఈ లంకాపట్టణమున సకల ప్రదేశములను గాలించితి. కాని జనకతనయ జాడ కానిపింపలేదు. తక్కిన సంపాతి సీత రావణునిగృహమున యున్నదని వక్కాణించెను. ఆనాడు రావణుడు సీతను గగన మార్గమున బలవంతముగా గొనితెచ్చునప్పుడు ఆ మహా పతివ్రత వగపాలై పడుదొరెమానవ ప్రాణములు బాసెనోకాక బోలుకొనలేదని క్రూరుడైన రావణుడు తనకు వైదేహి లొంగక పోవుటచే నలిగి ఆమె నిశితనుజిమి మ్రింగెనేమో? అట్లు కాదేని నాసాధ్వీమణి పంజరమున చిక్కిన పక్షివలె లంకాపురమున బంధీకృతయై పదింపది తనప్రియుడైన రాముని ధ్యానించుచు క్రుంగి కృశించి మృతిచెందెనేమో? ఆ దుర్వార్తను రామునికెట్లు ఎఱింగింపగలను? సీతనుగానక కిష్కింధకు ఏ ముఖముతో పోయి నా సహచరులగాంచెదను? అక్కటా! నా సముద్రలంఘనము, లంకాన్వేషణము నిష్ఫలమయ్యెగదా! నేను కిష్కింధకు చని రాముని కప్రియవార్త నెఱింగించితినేని కర్ణకఠోరము, ఇంద్రియక్షోభకరము కలిగించు నామాటవిని రాముడు ప్రాణములతో మనగలడా? సీతయందు ఆశలు గోల్పోయెనేని రాముడు జీవించునా? ఆ సంగతి వినుము; తప్పక రాముడు మృత్యువుపాలగును. అప్పుడు రాముని సోదరులు, తల్లులు వరుసగా నశింతురు. మా రాజు సుగ్రీవుని మాటయేమి? వానరులెల్లరు క్షీణింపగలరు. కాన నేను ప్రస్తుతము యుక్తమగు కార్యము నొనరింపవలయు.

"నేను కిష్కింధకు వెడలి సుగ్రీవునితో నా శ్రమ అంతయు వ్యర్థమయ్యెనని నివేదించి భయంకరమగు నగ్గోలు పుట్టించుటకంటె ఈ లంకావనములలోను, సముద్ర తీరములందు నాశేషించిన జీవితమును వానప్రస్థుడనై గడిపెదను. ఆ యువనును నేవెందులకు జీవించియుండవలెను? చితిపేర్చుకొని అందు దొర్లెదను. కాదేని ప్రాయోపవేశము చేసి చచ్చిన యెడల నాశరీరమును మృగపక్ష్యాదులు భక్షింపగలవు. అదియేగదా మహర్షులు చెప్పిన దివ్యమరణము. నా కీరాత్రి అంతయు వ్యర్థమయ్యెగదా. ఆదిలో లంకలో నడుగు పెట్టునప్పుడు లంకాధిదేవత నాకు శుభము కలుగునని వక్కాణించెనుగదా. సంపాతి సీత ఇటనున్నదని తన దివ్యదృష్టితో గాంచి చెప్పెను. ఒకవేళ రావణుడు సంపాతి సీతనుచూచిన పిదప ఆమెను చంపెనేమో? అంతయు సందేహాస్పదముగానున్నది. కావున నేను మరణించి సాధించునదేమి? బ్రతికి యుండిన మేలుపడయువచ్చును. లేదు; లేదు.

నేనిప్పుడే దశగ్రీవుని పరిమార్చెదను. ఏది ఏమైనను రావణుడు సీతనపహరించెనుగదా. కాన వానిపై పగదీర్చుకొను నట్లగును. లేదేని రావణుని పట్టి ఈడ్చుకొనిపోయి రామపాదములకు సమర్పించెదను," అని పలు తెఱంగుల చింతించుచు తీఱని దుఃఖము మనమ్మున బొరలుచుండ గత్యంతరమునుగానక దిక్కులు చూచుచుండ ఆకస్మాత్తుగా తానింతవరకు వెదకని యొక దివ్యభవనము దానికి సంబంధించిన నొకరమణీయోద్యానవనము ఆతని దృష్టికి గోచరంబయ్యెను. చుట్టును ఎత్తైన ప్రాకారముచే నావరింపబడియున్న ఆ వనమే అశోకవనము.

హనుమంతుడా దివ్యవనమును గాంచి, "ఓహో! ఈ అశోకవనమును నే నింతవరకు వెదకియుండలేదు, తప్పక ఇందు జానకిని గాంచగలను" అని మనంబున చింతించి రాముని తలచికొని సమస్తదేవతలకు, సకల భూతములకు, తన కార్యసిద్ధికై మ్రొక్కి, ధైర్యముబూని ఉత్సాహముతోడ అశోకవన ప్రాకారము నధిరోహించి ఆ సుందర వన సౌందర్యమును కన్నులార వీక్షించుచుండెను. ఆ శిశిర వసంతకాలము ప్రారంభమగుటచే చెట్లన్నియు పుష్పఫలములచే విలసించి మనోహరముగా నుండెను. వాయునందనుడంత దట్టమైన గుబురుగానున్న చెట్లసమూహములలో నొక్క తరిదేశమునకు దుమికెను. ఆ వాయుపుత్రుని దూకుడు తాకిడికి ఆ వృక్షములపై హాయిగా విశ్రాంతినొందు చుండిన పక్షులు మధురముగా కిలకిలారావములు చేయుచు నింగికెగిరెను; జింకలు బెదరుగొనగల మృగములు తలించెను; వికసించిన పుష్పములు జలజలారాలి ఆతని దేహమును కప్పివేసెను. ఆ పుష్పములన్నియు హనుమంతుని గ్రమ్ముటచేత నా కపివరుడు అశోకవన మధ్యమున పూలకొండవలె కాన్పించెను. దట్టముగా వికసించిన చిత్రవర్ణములుగల పూలచే గ్రమ్మబడిన హనుమంతునిగాంచి సకలభూతములు వసంతుడు ప్రాతఃకాలమున ఉద్యానవనమునకు విచ్చేసెనేమోయని తలచెను. వాయునందనుడు ఒక వృక్షమునుండి మఱియొక వృక్షమునకు దుముకుచు మనోహ్లాదముతోడ ఆ దివ్యవన సౌందర్యమును తిలకించెను. ఆ అశోకవనము మహోన్నత మనోహర సౌందర్యరాశి.

సువర్ణ, రజత రత్నదంత ప్రవాళములతో అలంకరింపబడి నిర్మింపబడిన నేలలు, మంటపములు, మిద్దెలు స్ఫటికముల మెట్లు, ముత్యాలసరుల త్రోవలు; పుష్పించిన పద్మోత్పలములతోడను చిత్రవిచిత్ర వర్ణములుగల నీటి పక్షులతోడను; తీగెలకొంపములు, పొదలగుంపులతోడను నిబిడీకృతమై అమృతతుల్యమగు నీటితోగూడిన నడివిగల జలాశయములు, జలధారలు, కృత్రిమపు గొండలు, కృత్రిమ వనములు, నదికాపులు కలిగి విశ్వకర్మ చాకచక్యముతో నిర్మింపబడి కన్నులపండువు గూర్చుచుండెను.

ఆ అశోకవనమున వృక్షముల మొదళ్ళలో నిర్మింపబడియున్న బంగారు సోపానములు; పాన్పులు; రతనపుగంబళ్లు; పీటలు పఱచి యుండిన తిన్ననైన తిన్నెలు; లతాపుంజ పత్రములచే దట్టమై శోభిల్లుచుండిన పసిండి వన్నెగలిగిన శింశుపావృక్షములు కలిగి, దాపునే పసిండి వన్నెగల వృక్షములకు చిఱుగంటలు బిగింపబడియుండుటచే చల్లని వాయువులకు నా గజ్జెల నాదములు మిళితమై వీనుల విందుగొలుపుచు అంతయు కన్నులవిందుగా నుండెను. హనుమంతుడంత సువర్ణపీఠముతో గూడి, చక్కని లేతచిగుళ్లు, చిక్కని ఆకుల తోనున్న శింశుపావృక్షము నధిరోహించి, "రాముని దర్శనార్థమై శోకపీడితురాలై యుండు సీత జీవించియుండెనేని వనవిహారమున కుతూహలము గలదిగాన ఆమె తప్పక ఈ అశోకవనమును దర్శింపగలదు. పూజ్యురాలగు సీత పతివిరహతాపముచే గుందుచు ఈ వనప్రదేశమునకు ఏకాంతముగా రాముని ధ్యానము చేసుకొనుటకై వచ్చియుండవచ్చును. వైదేహి వనవిహారమునందు మక్కువగలదని రామలక్ష్మణులు చెప్పియుండిరిగదా? కాన సీత చెట్లుచేమలను జూచుట కైనను ఇటకేతెంచగలదు. ఏది ఏమైనను సీత జీవించియుండెనేని ప్రాతఃకాలమున లోకమాతను పూజించుటకు, సంధ్యాకాలమున సంధ్యనుపాసించు నిమిత్తమై నిటకేతెంచగలదు," అని మనంబున తలంచి సీతనుగానగోరి ప్రసిద్ధిచెందిన చిక్కని యాకులుగలిగిన ఆ శింశుపావృక్షమ్ముల చాటునదాగి యొక కొమ్మపై కూర్చుండి నలుదిక్కుల పరికించి క్రిందికేలపై ఆ అశోకవనమంతయు కలయజూచెను. దేవేంద్రుని నందనవనమును, కుబేరుని చైత్రరథమును మించిన ఆ సుందరవనములో వేయి స్తంభముల మీదకట్టబడి, కైలాసపర్వతము మాడ్కి ధవళకాంతులు గలదియు, అపరంజి రంజితమై బుర్జాలయము మాడ్కి నొప్పుచుండిన నొకమేడను వాయునందనుడు గాంచెను.

ఆ దివ్యభవనమున నొక తిన్నెపై మాసిన వలువలు ధరించినదియు, రాక్షసస్త్రీలచే చుట్టబడినదియు, కృశించిన దేహము కలదియు, అపరూప సౌందర్యవతియునైయున్న యొక పవిత్ర స్త్రీమూర్తిని ఆంజనేయుడు గాంచెను. కృశించి తెల్లపాఱియున్న ఆమె ముఖము శుక్లపక్ష పాడ్యమి శీతకిరణుని నిర్మలమైన నెలవంకవోలె, దారుణ దుఃఖ సముద్రమున మునిగియుండుటచేత నామె సౌందర్యము దట్టమైన పొగచే గ్రమ్మబడిన అగ్నిశిఖవలె చంచలమై జ్వలించుచుండెను. మైలపడి చినిగిన పచ్చని యొంటిబట్ట కట్టియుండుటచే నామె మలినమై పాచిలురదచే గ్రమ్ముకొనిన పద్మమునుబోలి యుండెను. కన్నీటిచే నామెమోము తడిసి ఆహారము లేమిచే కడుకృశించి తెల్లపాఱి అంగారక గ్రహపీడితమైన రోహిణీకైవడి సంతపమును దక్కి మనోదుఃఖముచే గుందుచు నామె తన బంధుదర్శనమును ఆశను గోల్పోయి నిస్పృహ చెందియుండెను. ప్రియబంధువులను కానక ఎటుజూచినను రాక్షసాంగనలనే చూచుచు తన మందనుండి తప్పిపోయి భయంకరమైన వేటకుక్కల గుమిచే చుట్టబడిన ఆడులేడి పిల్లవలె నామె బిత్తరిచూపుల చూచుచుండెను. నల్లని త్రాచువంటి యొంటిజడ ఆమె కటి పురోభాగమున సంస్కారము లేక వ్రేలాడుచుండెను. ఆ దివ్యమోహన సుందరాంగి ఒక తాపసాంగనవలెగది పుడమిమీద కూర్చుండియుండెను. హనుమంతునికా పవిత్ర స్త్రీమూర్తి మతవ్యతిరేకులచే చింపివేయబడిన పవిత్ర స్మృతివాక్యము వలెను, అభ్యాసములేక క్షీణించిన గొప్పకలిమివలెను, విఘ్నము పోవుటచే అడుగిపోయినకీర్తి మాడ్కి భగ్నమైన ఆశవలెను, విఘ్నములచే నిండిన కార్యసిద్ధి వలెను, చెత్తతనముచే మరుగుపడిన జ్ఞానమాకైవడి, నిందావిహీనమైన పవిత్రతను ఆశ్రమముగా అపవాదుపాలు చేసినరీతి గోచరించెను.

అట్టి నిర్భాగ్యురాలైన జానకిని హనుమంతుడు కన్నులారగాంచి "నిరాశాపూరితురాలైయున్న ఈదివ్య సుందరమూర్తి నిక్కముగా రాముని ధర్మపత్ని సీతయే. రాముడు తనపత్ని ఏయేభూషణములు ధాల్చియుండెనని చెప్పియుండెనో, రావణుడెత్తికొనిపోవునప్పుడు ఏవి ఆభరణములు ధాల్చియుండెనో, ఆ భూషణములలో నామె ఋశ్యమూక పర్వతమున మూటగట్టి విసిరివేసినవి తప్ప తక్కినవన్నియు ఆమె ధరించియుండిన పాత్రముల చెట్లకొమ్మలకు దగిలించియుండెను. కాన ఈమె నిస్సందేహముగా జానకియే. ఈమె ధరించియుండిన పసిండి వన్నెపట్టుకోకలోని భాగమునే ఆనాడు ఆమె ఋశ్యమూక పర్వతమున జారవిడిచినది. బహుకాలముగా ధరించియుండుటచే నామె వస్త్రము తేజము సలిగి మలినమై

—కొరవ 10 పేజీలో

పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిస్టర్డు)
పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును
డాక్టర్ పిళ్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు-4. ఫోను నెం. 71354 రు.
బ్రాంచి:- 7, సారంగపాణికోవిల తూర్పువీధి - కుంభకోణము.
అన్ని మందులషాపులలోను దొరకును

కాకర్ల కామాక్షయ్యగారి పక్షవాతనివారిణి డిపో
మా "భువనేశ్వరి" గులికలు (రిజిస్టర్డు) పక్షవాతం, రక్తవాతం, వణుకు, తిమ్మిర్లను త్వరలో గ్యారంటీగా కుదుర్చును. మా ఫోటో ట్రేడ్ మార్కుగల ఔషధమునే వాడుము. వ్యాధి వివరములు తెలుపుడు — యింతకు మించినది ప్రపంచములో లేదు.
ఒక వారమునకు ఔషధము రూ. 7/- లు. ప్యాకింగ్‌పోస్టేజి వేరు.
'ఆయుర్వేదకేసరి' - 'వైద్యవిశారద' 'కవిరాజ్' కాకర్ల వెంకటప్పయ్య
పక్షవాత స్పెషలిస్టు (రిజిస్టర్డు) ఆయుర్వేద ప్రాక్టీషనరు - 222, కొత్తవారివీధి - నెల్లూరు.

ఆంధ్ర భావతరంగాలు

**** మా రాజకీయ పరిశీలకుడు ****

- వివిధ వర్గాలకు గాకుండా, అన్ని అభిప్రాయాలవారికి కార్యవర్గంలో స్థాన మివ్వమని హైకమాండు సలహా యిచ్చిందట. రాష్ట్రఅధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డిగారికి. ఇటువంటి సలహాయిస్తుందని తెలిసే ముందుగానే కార్య దర్శిత్వాది ప్రధానస్థానాలు భర్తీజేసుకొని ఢిల్లీకదిలారు రెడ్డిగారున. ఐక్యం కమ్మని సలహాయివ్వడం హైకమాండువంతు!. వాటిని తుంగలోత్రొక్కడం సంజీవరెడ్డి వర్గంవారి వంతుగా వుంటున్నది.
- తాము కాంగ్రెస్‌లోచేరడం తప్పు అని భావిస్తున్నట్లు ఏలూరులో చెప్పలేదని ఆచార్య రంగాగారు ప్రకటించారు. సలభైమంది శాసనసభ్యులు కాంగ్రెస్ నుండి తొలిగేవార్తగూడా యదార్థంకాదని ఖండించారు. తాను భూసంస్కరణలకు వ్యతిరేకిని కానని, ఆలోచనలోవున్న శాసనాన్ని అమలుజరుపమని కోరారు.
- పార్లమెంటు కాంగ్రెస్‌పార్టీ ఎన్నికలలోగూడా ఆంధ్ర సభ్యులు తగాదాపడి రాష్ట్రంలోనేగాక, బయటగూడా అప్రతిష్ఠపాలయ్యారు. కార్యవర్గసభ్యత్వాలకు ఒకేవర్గానికి చెందిన శ్రీమతి యశోదారెడ్డి – బలరామిరెడ్డిగారలు పరస్పరం వ్యతిరేకప్రచారం జేసుకోవడం ఇతర రాష్ట్రాలవారికి వినోదంగా వుండినదట!

సలహాలివ్వడం హైకమాండు వంతు!- ★ వాటిని తుంగలో త్రొక్కడం సంజీవరెడ్డివర్గంవారి వంతు!!

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డిగారు ఢిల్లీ నుండి తిరిగివచ్చారు. రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గంలో వివిధ వర్గాలకు గాకుండా 'వేర్వేరు అభిప్రాయాలు గలవారికి' ప్రాతినిధ్యమివ్వవలసినదిగా కాంగ్రెస్ హైకమాండు తనకు సూచించినట్లు ప్రకటించారు. వర్గాలంటే ఏమిటో, వేర్వేరు అభిప్రాయాలు గలవారంటే ఏమిటో, హైకమాండు భావం అర్థంకావడంలేదు. కాంగ్రెస్ అగ్రనాయకులు యిలాంటి అసహజ వాతావరణంలో, ఆకాశంలో విహరించుతుండబట్టే, పరిస్థితులు యీ విధంగా అధ్వాన్నమవుతున్నవి. ఎవరు గుర్తించినా గుర్తించకపోయినా, కాంగ్రెస్‌లో అన్ని చోట్ల, కడకు హైకమాండులోగూడా వర్గాలు లేకపోలేదుగదా! అయితే బాహ్య ప్రపంచానికి వర్గాతీతంగా కనుపించవలసిన అవసరమున్నా, అంతరంగికంగానైనా ప్రత్యక్ష పరిస్థితులను గుర్తించి వ్యవహరించక తప్పదు. అందువల్ల వివిధ అభిప్రాయాలుగల వారికి ప్రాతినిధ్యమివ్వడమంటే, వివిధవర్గాలకే మనం భావించవలసి వుంటుంది.

అన్ని వర్గాలకు ప్రాతినిధ్య మివ్వమని హైకమాండు యీరోజు క్రొత్తగా సూచించడంలేదు. ప్రతివిషయంలో అగ్రనాయకుల వైఖరి యిదే. కాని వారి సలహాను ఆచరణలో పెట్టేవారులేరు. అలా తమ సలహాను పాటించకుంటే దానిని పాటింపజేయాలనే పట్టుదల వారికుండదు! ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం ఏర్పడ్డప్పుడు, ఒక నిర్ణీత సంఖ్య దాకనే మంత్రులను నియమించమంటే పూర్తిగా మంత్రులపేర్లు ప్రకటించడం జరిగింది. ఇది ఎదుటివర్గంవారికి హైకమాండు స్థానం కల్పించమంటుందేమోనని బుద్ధిపూర్వకంగా జరిగిందే గాని, తెలియకగాదు. తనాటి వరకు సంజీవరెడ్డి ప్రతివర్గంవారికి మంత్రివర్గంలో స్థానంకల్పించుటకు హైకమాండుకు శక్తిచాలకుండావున్నది.

రాష్ట్ర కాంగ్రెసు విషయంలో గూడా అగ్రనాయకుల సలహావుంటుందనేది సంజీవరెడ్డిగారి వర్గంవారికి తెలియకపోలేదు. అందువల్లనే అధ్యక్షఎన్నిక కావడంతోనే, వుపాధ్యక్ష, కార్యదర్శిత్వాది స్థానాలన్నీ భర్తీ చేయబడ్డాయి. ఇక వీరిని తీసివేయమనరనేది తెలుసు. అగ్రనాయకుల కళ్లకుదుపుకు కార్యవర్గంలో ఎదుటి పక్షానికి చెందని భగవంతరావు గారిలాటివారు ఒకరిద్దరికి కార్యవర్గంలో చోటిచ్చినా యిబ్బందిలేదు. ఇంత తెలివితో రాజకీయం నెరపుతుంటే, అగ్రనాయకులు కళ్లప్పగించి చూడడం తప్పితే, ఏమీ చేయలేకపోవడం కాంగ్రెస్ దురదృష్టమే.

అధ్యక్ష ఎన్నిక అనంతరం, ఐక్యతాదృష్టి ఏమాత్రమున్నా, ప్రధాన కార్యదర్శిత్వమూ, వుపాధ్యక్ష, వుపకార్యదర్శిత్వాలు, కార్యవర్గ సభ్యత్వాలు యిచ్చి చెన్నారెడ్డి వర్గం వారిని కలుపుకొని వుండవలసింది. హైకమాండుగూడా దీనికి కృషిచేసి వుండవలసింది. సలహాలివ్వడం హైకమాండు వంతు, వాటిని తుంగలో త్రొక్కడం సంజీవరెడ్డి వర్గంవారి వంతుగా వున్నపుడు కృషిచేసి లాభమేమున్నది? అయితే ఎదుటివారిని కలుపుకొని పోవలసిన మరొక పదవకాశాన్నిగూడా అధికారవర్గం త్రోసివేసిందనేది మరువరాని సత్యం.

★

రంగాగారి వర్గం కాంగ్రెస్‌నుండి బయటకుపోదు అని గతవారం మేము సూచించాము. అది యదార్థమని యీ వారంలో ఢిల్లీనుండి రంగాగారు చేసిన ప్రకటన స్పష్టంగావిస్తున్నది. వారు యీ విధంగా ప్రకటించారు.

"ఏలూరులో గతనెల 27 తేదిన నేను యిచ్చిన వుపన్యాసం తప్పుగా ప్రచురితమైనది. ఇంతకూ నేను చెప్పినది యిది:

"కాంగ్రెస్‌లో తిరిగి చేరడం పొరపాటయిందన్న అభిప్రాయం నాకు, నా సహచరులకు కలుగనివ్వగూడదు.

"కాని దురదృష్టవశాత్తు నేను చెప్పిన దాంట్లో కొంత తీసివేసినందున కాంగ్రెస్‌లో చేరడం తప్పయిందన్నట్లుగా నా ప్రసంగాన్ని అర్థంచేసుకోవడం జరిగింది"

నలభైమంది శాసనసభ్యులు రాజీనామా లిచ్చి పోతారనే విషయంగూడా అబద్ధమని రంగాగారు ఖండించారు. ఏలూరు వుపన్యాసం తర్వాత ఆంధ్రరాజకీయవాదులలో కల్గిన ఆపోహ రంగాగారి యీ ప్రకటనవల్ల తొలగిపోగలదు.

★

భూసంస్కరణల విషయంలో గూడా యిటీవల సంజీవరెడ్డిగారి ప్రకటనలకు రంగాగారు చిన్న సమాధానం చెప్పారు.

"సాగుచేయకుండా ఎన్నిఎకరాలున్నా అటువంటివారుగూడా రైతులేనని నా అభిప్రాయంగా శ్రీ సంజీవరెడ్డి ప్రకటించినట్లు ఒక వార్త ప్రచురితమైనది. 1935లో మంత్రిపదవులకు కాంగ్రెస్ సిద్ధపడటానికి ముందే చాలకాలంగా నేను కౌలుదార్లకు రక్షణ నివ్వాలని

వున్నవి. భూసంస్కరణలు ఆవశ్యకమని తరంగా తేవాలనే చిత్తశుద్ధి ఏ కొంచెంవున్నా, సీలింగువగైరా విషయాలనుగూర్చి బహిరంగంగా చర్చిస్తూ, భూస్వాములు జాగ్రత్తపడుటకు కావలసిన వ్యవధిని కల్గించివుండరు. అదీగాక భూసంస్కరణల చట్టం అమలుకు వచ్చే క్షణంవరకుజరిగే అన్యాక్రాంతాలన్నీ చెల్లబడుతాయని, కుటుంబంలోవున్న సభ్యులందరి పేర వ్రాసినవిగూడా చెల్లుతాయని ముఖ్యమంత్రిగారు చెప్తున్నారు. రైతులదృష్ట్యా యిది న్యాయమైనదా కాదా అనేది కాదు యిప్పటిప్రశ్న. కాని బహిరంగ సభలలో తామొక్కరే అభ్యుదయ వాదులమైనట్లు, నిరుపేద జనావళి అర్థరక్షకులమైనట్లు; వాదిస్తూవచ్చాను. అటువంటి నన్నుగురించి శ్రీ సంజీవరెడ్డిగారు ఎందుకు దురభిప్రాయపడ్డారో అర్థంకావడంలేదు. ఇటీవల భూసంస్కరణల గురించి ఆంధ్రప్రభుత్వం ఏవో కొన్ని ప్రతిపాదనలు తలపెట్టినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఆ ప్రతిపాదనలు వెంటనే శాసనంగా రూపొందించగలరని నేను ఆశిస్తున్నాను. ఇక తగాదా అనవసరం"

భూసంస్కరణలకు సంబంధించిగూడా రంగాగారిపై యిక దుష్ప్రచారానికి అవకాశంలేదు.

★

భూసంస్కరణల విషయంలో వాదోపవాదాలు, రాజకీయ ప్రచారాలు, వ్యక్తులపై దుష్ప్రచారం మినహాయిస్తే, జరిగినదేమీ కనపడడంలేదు. భూసంస్కరణలకు వారు వ్యతిరేకులు వీరు వ్యతిరేకులు అంటూ కాలం వెళ్ళబుచ్చడమే గాని, తమ అనుకూలతేమిటో వీరు యీనాటికి రుజువుపరచలేదు. ఈ సమస్యపై అధికారవర్గంవారి వుపన్యాసాలు ఎంత విస్తారాత్మకంగా వున్నవో, వారి చర్యలు అంత అనుమానాస్పదంగా కాంగ్రెస్‌లోని తమ వ్యతిరేకవర్గంవారిపై దుమ్మెత్తిపోసే శ్రీ సంజీవరెడ్డి ప్రభృతులు క్రియారూపంలో భూసంస్కరణల ప్రయోజనం ఏవిధంగాలేకుండా చేస్తున్నది, ఈ సమస్యను కేవలం రాజకీయప్రచారంగా ఏవిధంగా వుపయోగించుకుంటున్నది, పాఠకులదృష్టికి తెచ్చుటకుమాత్రమే యిక్కడ వుదహరించాము. సంజీవరెడ్డివర్గంవారు యీ భూసంస్కరణల సమస్యను కేవలం తమ అధికారం నిల్పుకొనుటకు, నెహ్రూలాంటి అగ్రనాయకుల సానుభూతి పొందుటకు ఒక ప్రచారసాధనంగా వుపయోగించుకుంటున్నారు.

★

ఆదేమి దురదృష్టమో గాని ఆంధ్రలో ప్రతిసమస్య ముఠాదృష్టితో పరిశీలింపబడుతున్నది. అది మంచిగాని చెడ్డగాని యిదే గీటురాయి. అందువల్లనే చిన్నవిషయంగూడా రాద్ధాంతం అవుతున్నది. దీనికి ఏ ఒక్కరో బాధ్యులని చెప్పలేము. అందరూ దాదాపు యిదేమార్గాన నడుస్తున్నవారే. రాష్ట్రం అధోగతి పాలగుటకు, కాంగ్రెస్ శక్తిహీనమగుటకు యిదే కారణం.

—కొరవ రి.వ [illegible]

పండిత డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
Diamond 1898 1958 Jubilee
ఆయుర్వేదాశ్రమం[ప్రైవేట్]లిమిటెడ్,
మదరాసు-17.

గాలిబ్ స్థానంలో శ్రీ గోపాలరెడ్డి

గాలిబ్ స్థానంలో శ్రీ గోపాలరెడ్డి

ప్రస్తుతం రాజ్యసభ సభ్యుడుగా వుంటున్న గుంటూరు కాంగ్రెస్ ముస్లిం శ్రీ గాలిబ్‌సాహెబ్ రాజీనామా చేస్తారని, వారిస్థానంలో శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు రాజ్యసభకు ఎన్నుకోబడతారని తెలుస్తున్నది.

రాజ్యసభకు ఎన్నికైన తర్వాతనే అత్మకూరుశాసనసభ్యత్వానికి గోపాలరెడ్డిగారు రాజీనామా యివ్వవచ్చు.

దేవాలయంపనికి టెండరు

* * *

నెల్లూరుతాలూకా కోటపల్లి గ్రామంలో కేంచేసియుండు శ్రీ కోదండరామస్వామివారి దేవస్థానం తాలూకు దేవాలయంలో మిగిలిన పనులకు 23-5-1958 తేది మధ్యాహ్నం 2 గంటలలోపల సీల్డుటెండర్లు పెట్టుకోవలెను.

ఎస్టిమేటుమొత్తం రూ. 700/- లు

ధరావతు రూ. 35/- లు

మిగత వివరాలు:- ధర్మకర్తగారి వద్దగ తెలుసుకోవచ్చును.

—చలువాది బాలయ్య.

ధర్మకర్త - కోటపల్లి.

టెండరు నోటీసు

* * *

కావలి పంచాయతీ ఏరియాలో పంచాయతీకి సంబంధించిన ఈ దిగువపనికి సీల్డుటెండర్లు కోరబడుచున్నవి. టెండరుతోటి ఎస్టిమేటు మొత్తంలో 5% కోత్వన చెల్లించి పొందిన రసీదుతోటి 21-5-1958 తేది సాయంకాలం 4 గంటలలోగా పంచాయతీ ఆఫీసులో యీ దిగువ సంతకము చేసినవారివద్ద దాఖలు చేసుకొనవలయును. టెండర్లు సాయంత్రం 4-15 గంటలకు పరిశీలింపబడుననియు, యితర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

—వి. పెరుమాళ్ళునాయుడు,

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

కావలిపంచాయతీ, 13-5-58.

(1) కావలి పంచాయతీకి చెందిన కూరగాయల మార్కెట్టులో ముందుభాగమున కొరవ నాలుగుకొట్లు కట్టుట.

—ఎస్టిమేటుమొత్తం రూ. 6600/- లు.

గూడూరు డి॥ ము॥ కోర్టులో

Tirupati D. M. Court O. S. 467 of 49.
E. P. 315 of 57.

భీమిరెడ్డి రామలింగారెడ్డి, (సా) - యేర్పాంబ్రపత్వం - చిత్తూరుజిల్లా —వాది.

పి. మస్తాన్‌ప్రిన్సమనాయుడు - అడ్వొకేటు - కడప ... —ప్రతివాది.

యీ నెంబరు డిక్రిబాకీకిగాను వాది ప్రతివాది గా॥ స్థిరాస్థిని వేలమువకు కోరియున్నాడు. 30-6-1958 తేదిన యీలము వేయబడును.

ఆస్తివివరం:- నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టు ఇలాకా గూడూరు సబురిజిస్ట్రరులో చేరిన గూడూరు తా॥ నె 3 రు మంగళపూరు గ్రామములో ప్రతివాది గా॥ ఆస్తివివరము:-

నె 134 రు పట్టా దాఖలా సర్వేనె 191-బి ఎ 35-20 ట్లు శిస్తు రూ. 24-3-0 లు గల భూమికి హద్దులు:-[తూ] చేరెడ్డి రామక్రిష్ణారెడ్డి వగైరాలభూములు[ద]పోరంబోకుగుంట [ప] ఎద్దుల రామక్రిష్ణారెడ్డి వగైరాలభూమి [ఉ] పెరికెల గుర్వయ్య వగైరాలభూములు. యీ హద్దులలోని పైకనిన ఎ 35-20 ట్లు భూమిన్ని, ఈ భూమిలోవుండునట్టి వరలక్ష్మి మైకామైన్సులను పేరుగల అభ్రకంగనియున్ను ఈ ఆస్తియున్ను. ఇందులో వుండునట్టి నానాజాతి ఫలవృక్షములున్ను. ఈ ఆస్థి 5-3-41 తేదిన ప్రతివాది గవర్నమెంటువారికి 20 సంవత్సరములకు వ్రాయించియిచ్చిన అగ్రిమెంటు సన్నూ 13-4-1943 తేదిన ప్రతివాది గవర్నమెంటువారికి రూ. 950/- లకు వ్రాయించియిచ్చివుండు అగ్రిమెంటుకున్నూ లోబడి సుమారు క్రియం రూ. 3000/- లు.

—ఆస్తికాల రామనాథం - వాదిఅడ్వొకేటు.

పెండ్లికట్నం రూ. 5 లు

చెన్నూరు పంచాయతీ అధ్యక్షులు శ్రీ అల్లం కృష్ణయ్యగారి అన్నకుమార్తె సౌ॥ జయలక్ష్మమ్మను - శ్రీ బొజ్జా రమణయ్యగారికిచ్చి యీ నెల 9 తేది చెన్నూరులో జరిపిన వివాహ సందర్భమున కృష్ణయ్యగారు జమీన్ రైతు అభివృద్ధి కాంక్షిస్తూ ఆయాచితముగ రూ. 5/- లు కట్నం పంపిరి. వారి అభిమానమునకు కృతజ్ఞులము.

వధూవరులకు మా ఆశీర్వాదములు.

—నెల్లూరు వెంకట్రామానాయుడు,

పత్రికాధికారి.

జమీన్ రైతు

శ్రీ విలంబి, వైశాఖ బహుళ త్రయోదశి 26 వైశాఖం 1880. (16-5-1958)

డాక్టర్ ఖాన్‌సాహెబ్

రాజాజీ నుడివినట్లు గాంధీజీ హత్య తర్వాత, భారతీయులను శోకపరితప్తులను జేసిన విషాద సంఘటన డాక్టర్ ఖాన్‌సాహెబ్ హత్య.

ఖాన్‌సాహెబు అగ్రశ్రేణికి చెందిన స్వాతంత్ర్యయోధుడు. త్యాగమయ జీవితంతో, నిస్వార్థసేవతో ప్రజాహృదయాలను చూరగొన్న మహావ్యక్తి ఖాన్‌సాహెబు. మత దురహంకార వికటాట్టహాసధాటికి కట్టుకొని దృఢంగా నిలచిన ఆదర్శ జాతీయవాది ఖాన్‌సాహెబు. దేశవిభజన వరకు గాంధీజీ శిష్యుడుగా, కాంగ్రెస్‌వాదిగా అచంచలభక్తితో సేవించిన ఆదర్శవ్యక్తి ఖాన్‌సాహెబు. అందువల్లనే ప్రస్తుతం మన దేశీయుడు గాకపోయినా, యిటీవల మన సమస్యలు కొన్నింటి విషయంలో మన వ్యతిరేక దృక్పథాన్ని కల్గివుండినా, ఖాన్‌సాహెబు పాకిస్థానీయులకంటే, భారతీయులకు ఎంతో ఆత్మీయుడుగా మనం భావిస్తున్నాం. ఖాన్ సోదరులంటే మన పూర్వపు గౌరవభావంలో ఏమాత్రం లోటుపోలేదు సరిగదా, ఆ నాయకులు తిమకుగిట్టని వాతావరణంలో బందీలుగా వున్నారని బాధపడుతున్నాం. అలాంటి సందర్భంలో ఖాన్‌సాహెబుహత్య భారతీయులకు తీరని మనస్తాపాన్ని కల్గించింది.

ఖాన్‌సాహెబ్ ఎంతటి ప్రజానాయకుడో అంత పాలనాదక్షుడుకూడా. అవిభాజ్య భారతదేశంలో సరిహద్దురాష్ట్రి కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా విభజనవరకు పనిచేశారు. పాకిస్థాన్ అవతరణానంతరం ఎంతోకాలం జైలులోవుండి రెండేళ్లక్రితం విడుదలై, పాకిస్థాన్ రాజకీయాలలోకూడా అచిరకాలంలో వున్నతస్థితికివచ్చి; పాకిస్థాన్ కేంద్రమంత్రిగా, పశ్చిమపాకిస్థాన్ రాష్ట్రిముఖ్యమంత్రిగా పనిచేయడమేగాక, రిపబ్లికన్ పార్టీని స్థాపించి, ముస్లింలీగును పతనం గావించి, తన పార్టీని అధికారానికి తేగలిగారు. ఇంత తక్కువవ్యవధిలో, యింతటి ప్రాభవాన్నిపొందిన ఖాన్‌సాహెబ్ పాకిస్థాన్‌లో లౌకికరాజకీయ పక్షాలకు ఆశాజ్యోతిగా వుండినారు. వారి హత్య అలాంటివర్గాలకు అశనిపాతం!

76 సంవత్సరాల త్యాగమయ జీవితంతో పండిన ఖాన్‌సాహెబు కడకు ఒక దౌర్భాగ్యుని కత్తికి ఎరగావడం విషాదకరం. పాకిస్థాన్‌లో వెల్లువెత్తుతున్న నైరాశ్యప్రవృత్తికి, ధనమానప్రాణాలకు రక్షణలేని అరాజకత్వానికి యిదొక నిదర్శనం.

ఖాన్‌సాహెబు హత్యకు రాజకీయ కారణములున్నవో లేవో తెలియదు. కాని రాజకీయ కారణంలేకుండా యింతటిదారుణం జరుగుతుందని భావించవీలులేదు. హంతకుడు దొరికాడుకాబట్టి, యీ హత్యకుగల కారణాలు పూర్తిగా బయటపడగలవని ఆశిస్తున్నాము. ఇప్పటికే తొమ్మిదిమంది ఖాక్సార్ నాయకులను పాకిస్థాన్ ప్రభుత్వం అరెస్టుచేసింది. ఈ హత్యకు జరిగిన కుట్రను అలక్ష్యంలేకుండా పూర్తిగా బయటకుతీసి, కుట్రదారులను శిక్షించి, ముమ్ముందు యిలాంటి హత్యలకు అవకాశంలేకుండా చేయవలసివున్నది.

ఖాన్‌సాహెబు యిటీవలి రాజకీయాలతో ఏకీభవించలేక పోయినా, దాదాపు నలభై సంవత్సరాలుగా చేదోడు వాదోడుగా వుంటూ, తన వుద్యమంలో ప్రధాన సైనికుడుగా నిలుస్తూవుండిన అన్నసుకోల్పోయి ఏకాకియైన సరిహద్దు గాంధీ ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్‌కు యీ దుఃఖ సమయంలో యావద్భారతము సానుభూతిని తెలియజేస్తున్నది. స్వర్గధామాన్నలంకరించిన ఖాన్‌సాహెబ్ ఆత్మకు శాంతికలుగుగాక. ఆ మృతజీవునికివే భారతీయుల భక్త్యంజలి.

వార్తలు-వ్యాఖ్యలు

కాంగ్రెస్ సంస్కరణ

కాంగ్రెస్ సంస్థకు సంబంధించిన లోపాలను, బలహీనతలను పరిశీలించి, నివారణమార్గాలను అన్వేషించుటకు ఢిల్లీలో మూడురోజులు సమావేశమైన అఖిలభారత కాంగ్రెస్‌సంఘం రహస్య చర్చలు జరిపింది. పలుచోట్ల కాంగ్రెస్ అధ్యక్షులలో ప్రబలిన కర్తవ్యవిస్మరణం మన స్తత్వం కాంగ్రెస్ నేటిస్థితికి కారణమని నెహ్రూజీ అంటే, కాదు అధికారాన్నంతా గుప్పిటపట్టుకున్న ముసలి నల్గురు అగ్రనాయకులే నేటి దుస్థితికి కారకులని రాష్ట్రనాయకులు ఆరోపించారు. ఆత్మపరిశోధనకు జరిగిన యీ సమావేశం పరస్పర ఆరోపణలతో, దాపరికంలేని అభిప్రాయ ప్రకటనలతో నిశిత విమర్శలతో ముగిసింది. సభ్యుల చర్చలధోరణి గమనిస్తే, అగ్రనాయకత్వంపట్ల ఎంత అసంతృప్తివుండేది తెలుస్తుంది. కాంగ్రెస్‌సంస్థ పునరుజ్జీవనానికి ముందు, అగ్రనాయకుల భావధోరణులు సమన్వయం కావలసియున్నవి. కాంగ్రెస్ కార్యవర్గం, మొన్నటి సమావేశంలో సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలన్నిటిని దృష్టిలో పెట్టుకొని, దీర్ఘంగా చర్చించి, కాంగ్రెస్ పూర్వపు ఔన్నత్యాన్ని పొందుటకు, సంస్థ పునీతమగుటకు అవసరమైన నిర్ణయాలను చేయగలదని ఆశిస్తాము.

కమ్యూనిస్టులు-నెహ్రూ

భారత కమ్యూనిస్టుల భావదాస్యాన్ని గూర్చి ప్రధాని నెహ్రూ మంచి సమయంలో చక్కని అభిప్రాయాలు వెలిబుచ్చారు. కమ్యూనిస్టుపార్టీ ప్రజాస్వామ్యాన్ని చేపట్టామని, శాంతియుత పద్ధతుల్లో సోషలిజం స్థాపించడం తమ ధ్యేయమని అమృతసర్‌లో తీర్మానించి, ప్రజలను పెడదారి పట్టించను ప్రయత్నించింది. కేరళలో రాజ్యాంగబద్ధంగా, అభ్యుదయకరంగా ఎట్లా పాలన సాగిస్తున్నామో చూడండి అని కూడా ప్రకటిస్తున్నారు. వినోబాజీలాంటి పెద్దలే అమృతసర్ తీర్మాన చిత్తశుద్ధిని శంకించవద్దంటున్నారంటే, సామాన్య ప్రజలు మోసపోవడం వింతగాదు. కమ్యూనిస్టుల ప్రజాస్వామ్యము, శాంతియుత పద్ధతులు చూడవలసింది యీనాడు గాదు. కాంగ్రెసుస్థితికి ఆ పార్టీ వచ్చిననాడు దాని నిజస్వరూపం బయటపడుతుంది. ఇన్ని వుపన్యాసిస్తున్న కృశ్చేవ్ యుగోస్లావియా స్వతంత్రప్రతిపత్తిని సహించలేకున్నాడు; తన వ్యతిరేకులను ప్రవాసాలకు పంపుతున్నాడు. నూరు అభిప్రాయాలు విలసిల్లనివ్వమని వుద్బోధ చేసిన మావో చైనాలో, అధికారపార్టీతో ఏకీభవించని వారి బహిష్కరణలు జరుగుతూనే వున్నవని, అందువల్ల నాయకుల మన స్తత్వాలలోమార్పు రాలేదని నెహ్రూ అన్నారు. రష్యా ప్రకటనకుముందు అనుకూలంగా, తర్వాత ప్రతికూలంగా యుగోస్లావియా కమ్యూనిస్టుపార్టీకి భారత కమ్యూనిస్టులు పంపిన పరస్పర విరుద్ధ సందేశాలనుబయటపెట్టి, వారి భావదాస్యాన్ని లోకానికి వెల్లడించారు. ప్రధాని నెహ్రూ వెలిబుచ్చిన యీ అభిప్రాయాలకు విదేశాలలో అధిక ప్రాధాన్యత యివ్వబడింది. భారత కమ్యూనిస్టులలో మార్పు మనస్తత్వంపోలేదని, వారి విజాతీయతలో మార్పులేదని ప్రజలు గమనించి కమ్యూనిస్టుల తీర్మానాలకు మోసపోకుందురుగాక!

దేవికోలం ఎన్నిక

కేరళ భవిష్యత్తుకు ప్రతిబింబంగావున్న దేవికోలం వుపఎన్నికలో కాంగ్రెసు విజయం తథ్యమంటున్నారు పరిశీలకులు. ఎన్నికప్రచారంకోరికగా వున్నది. దేవికోలం ఒక కురుక్షేత్రంగా తయారైనది. వేనవేలు వలంటీర్లు వందలకొద్దీ కార్లు జీపులు ఎన్నిక ప్రచారంలో నిమగ్నమైవున్నవి. దేశమంతటినుండి నిధులు వసూలుచేసి యీ నియోజకవర్గంలో కుమ్మరిస్తున్నది. కమ్యూనిస్టుపార్టీ జీపులు, కార్ల సంఖ్యచూస్తే—యివన్నీ ఎక్కడనుండి వస్తున్నవో ఆశ్చర్యపడుతున్నారు. రాజకీయజ్ఞులు మంత్రులు పాల్గొనక పోలేదేమి, ప్రభుత్వయంత్రాంగమంతా యిక్కడ కేంద్రీకృతమైవుంది. కాని కమ్యూనిస్టులు ఏకాకులయ్యారు. కాంగ్రెసు అభ్యర్థిని ప్రజాసోషలిస్టులు, ముస్లింలీగు తదితర పలుకుబడిగల వర్గాలన్నీ బలపరుస్తున్నవి. 1 లక్ష 60 వేల మంది వోటర్లలో 75 వేల మంది తమిళులు. ఫలితమంతా వీరిమీద ఆధారపడి వుంటుంది. గత పర్యాయం వ్యతిరేకించిన తమిళ నాయకులందరు యీ దఫా కేరళ కాంగ్రెసును బలపరుస్తున్నారు. మద్రాసు మంత్రులు, కామరాజుతోసహా తమిళ వోటర్లను కలుసుకొని ప్రచారం చేసివచ్చారు. అంతేగాక తోట కార్మికులు అత్యధికంగాగల యీ నియోజకవర్గంలో మూడు కార్మిక సంఘాలు కాంగ్రెసు అభ్యర్థిని సమర్థిస్తున్నవి. కాంగ్రెస్ - కమ్యూనిస్టు అభ్యర్థులుగాక రంగంలోవున్న యిరువురు స్వతంత్రులపోటీ కాంగ్రెసుకే అనుకూలం గావడం విశేషం. పై పరిస్థితులనుబట్టి కాంగ్రెస్ గెలుపుకు సందేహముండదంటున్నారు. ఈ రోజు (16 తేది) పోలింగు. దేవికోలంలో కాంగ్రెస్ గెలుపు, భారతదేశంలో ప్రజాస్వామ్యవిజయంగా భావించవలసి వుంటుంది.

—కొరవ 6 పేజీలో

గూడూరు వార్తలు

★ ★ ★ మా వితేకరి ★ ★ ★

బోర్డుహైస్కూల్ సారస్వత సంఘ వార్షికోత్సవాలు

గూడూరు బోర్డుహైస్కూలు సారస్వత సంఘ వార్షికోత్సవాలు, యీ సంవత్సరం క్రొత్తపంథాలో జరిగినవి. ఈ నెల 7 తేది 'సుహృద్భావన సమీకరణోత్సవం', 8 తేదిన 'వైజ్ఞానిక పరిదర్శనములు' జరిగినవి.

సుహృద్భావన సమీకరణోత్సవ పథమున శ్రీ పాన్నలూరు కోటారెడ్డిగారు అధ్యక్షత వహించారు. హెడ్‌మాస్టరు శ్రీ వి. యజ్ఞ నారాయణయ్య సదస్యులకు స్వాగతం చెప్పగా, పాఠశాల భవన విస్తరణకు సాయపడాలని పౌరులకు విజ్ఞప్తిచేశారు. అధ్యక్షులు శ్రీ కోటారెడ్డిగారు మాట్లాడుతూ, పురజనుల సుహృద్భావం ఎల్లప్పుడు లభించగలదనియు సమీకరణ మాత్రమే ఆవశ్యకమన్నారు. రాయలసీమ ఔన్నత్యనివారణనిధిలో మిగిలియున్న రు. 22 వేలను హైస్కూలు భవన విస్తరణకు యిచ్చి, పై అంతస్థులో రెండు గదులను వీడాదిలోగా కట్టించి యిస్తామని వాగ్దానంచేశారు. ఈ సందర్భంలో డాక్టర్ కృష్ణస్వామిగారు వుపన్యసిస్తూ, విద్యార్థుల దృష్పథం సాంకేతిక విద్యపట్ల మరలాలనీ; శాస్త్రీయ వైజ్ఞానిక విద్యాభివృద్ధికోసం ఇంగ్లీషుభాషను అధికారభాషగా గుర్తించాలనీ విజ్ఞప్తిచేశారు. పాఠశాల అభివృద్ధికి పురప్రముఖులతో కూడిన ఒక సంఘాన్ని నియమించాలని శ్రీ యుతులు సి. వి. కృష్ణయ్య, పూడి వీరరాఘవయ్య, గంధేటి వీరసుబ్రహ్మణ్యంగారలు కోరారు. అనంతరాత్రి 'ప్రథమాంకం', 'ఎవరుదొంగ', 'మిత్రలాభం' అనుమూడు నాటికలను విద్యార్థులు ప్రదర్శించారు.

రెండవరోజు వైజ్ఞానికోత్సవాలు జయప్రదంగా జరిగాయి. పాతవిద్యార్థుల సంఘాధ్యక్షులు శ్రీ సి. వి. కృష్ణయ్యగారు, గూడూరు సంస్కృతీ సమ్మేళనం వారిచే వైజ్ఞానిక పరిదర్శనములను జరిపించుటకు వీలుగా క్రొత్తగా నిర్మింపబడిన వేదికను, లాంఛనప్రాయంగా ప్రారంభోత్సవంచేశారు. సారస్వత సంఘాధ్యక్షులు శ్రీ వి. వై. నారాయణయ్య, వేదికను నిర్మించియిచ్చిన సంస్కృతీ సమ్మేళనంవారికి కృతజ్ఞతను తెలిపారు. విద్యార్థి నాయకుడు కె. బాలకృష్ణయ్య కార్యదర్శి నివేదికను సమర్పించారు. ఆతరువాతి విద్యార్థులు, 'వింతవైఖరి', 'మానవుడు', 'బంగారుపంకెర్లు' అను నాటికలను అత్యద్భుతంగా ప్రదర్శించారు. వీమ్మట ఆటపాటలు, వినోద విజ్ఞాన పరిదర్శనంలో గెలుపొందినవారికి, రక్షాపాత్ర శ్రీ యస్. వి. నరసింహారావుగారు బహుమతులను పంచిపెట్టారు.

హెడ్‌మాస్టరు శ్రీ వి. యజ్ఞనారాయణయ్యగారి వందనసమర్పణంతో కార్యక్రమం సమాప్తమైంది.

* * *

సైకాగనులలో ఆరోగ్యము

నెల్లూరుజిల్లా గూడూరు, రాపూరు తాలూకాలలోని సైకాగనుల పరిశీలనలో ఆరోగ్యాన్నిగురించి పర్యవేక్షించుటకుగా, ఆంధ్రపరిదేశ్ అసిస్టెంట్ డైరక్టరు ఆఫ్ పబ్లిక్ హెల్త్, మలేరియా, సైకేరియా లకుకేటాయించిన డాక్టరు వి. డి. పరమశివంగారు, నెల్లూరులో యీ శాఖకుకేటాయించిన హెల్త్ ఆఫీసరు కెప్టన్ మోహనరావుగారితోకలసి, యీ నెల 6 తేది 'పా' మైలవము, గోగినేని పురంలోని "కృష్ణా" మైకా ఫ్యాక్టరీని పరిశీలించారు. ఈ సందర్భంలో మలేరియా నిర్మూలన కార్యక్రమాన్ని వివరించారు.

* * *

సైదాపురం వార్షికోత్సవం

సైదాపురంలోని జిల్లాబోర్డు ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవము యీ నెల 11 తేది, శ్రీ సి. జనార్దనరావుగారధ్యక్షతన జరిగింది. పరీక్షానిర్వాహకాధ్యాయిని శ్రీమతి సి. రుక్మిణమ్మ గారు, పథికులకు స్వాగతంచెప్పారు. శ్రీ సి. సామ్యూల్, వి. జి. కృష్ణమూర్తిగారలుపన్యసించారు. రిబ్బనునృత్యము, ధాన్యనృత్యము, మయూరనృత్యము, మైనపువత్తుల నృత్యము, నాటికలు ప్రదర్శింపబడినవి. ఆటలపోటీలలో గెలుపొందినవారికి, కృష్ణామైనింగ్ కంపెనీ జనరల్ మేనేజరు శ్రీ ఈడ్పుగంటి నరేంద్రనాథ్ బెనర్జీ బహుమతులుపంచారు.

* * *

మునిసిపల్ కమిషనర్‌కు వీడ్కోలు

స్థానిక మునిసిపల్ కమిషనర్ శ్రీ వి. జయరాంనాయుడుగారు కేపట్టెకు బదిలీ కాబడిన సందర్భంలో, వారి గౌరవార్థం, యీ నెల 8 తేదిన ఆల్ఫాహోటలందు జరిగింది. నాటి వీడ్కోలుసభకు శ్రీ పూడి వీరరాఘవయ్య అధ్యక్షత వహించారు. వైస్-ఛైర్మన్ శ్రీ సి. సి. సుబ్బయ్య, మునిసిపల్ సిబ్బంది తరపున శ్రీయుతులు యల్. రామయ్య, డాక్టర్ సీతారామయ్యగారలు జయరాం నాయుడుగారి సేవను ప్రశంసిస్తూ మాట్లాడారు.

* * *

చోరీ నేరాలు

ఈ నెల 11 తేది గూడూరు మార్కెట్ల పేటలో ఎవరో క్రొత్తమనిషి తిక్కవసరుకొన్ని ఆటపస్తువులు, కాలిబూట్లు అమ్మచూండగా, గూడూరు పోలీస్ పందేసించి, అతనిని అరెస్టుచేసి, మనూరు రు. 250/-ల విలువగల పలురకాల సామానులు పట్టుకురచుకున్నారు. వీటిలో కలకత్తాలోని బల్‌బీర్ కంపెనీవారి ఆర్డరుబుక్, అందులోని ఒక బిల్లులో 10వ తేదీన నెల్లూరు ట్రంకురోడ్డులోని బాబాస్టోర్స్ వారివద్ద ఒక ఆర్డరు తీసుకున్నట్లుగా, చెరంజిత్ సింగ్ అనేపేరుతో పరిచయపత్రాలు, మరికొన్ని కంపెనీల ధరల పట్టీలు వగైరాలుకూడ సూట్‌కేసులో వుండినవట. పోలీస్ దర్యాప్తులో, యీ వ్యక్తి మదరాసు మింటుబీధిలోని రత్నసభాపతి కుమారుడు చంద్రశేఖరన్ అని తేలింది. 10 తేది రాత్రి ప్యాసింజరులో ప్రయాణముకేక్తూ నెల్లూరు వాయుడుపేట స్టేషనులకు మధ్య తాను యీ సామానులను కొంకలించినట్లుగా ముద్దాయి చెప్పుచున్నట్లు తెలుస్తున్నది.

గత మాసంలో గూడూరు మునిసిపల్ విద్యుత్తు యింజనీర్ శ్రీ వై. రామచంద్రారెడ్డిగారి యింటిలో చోరీపోయిన నగలయాచారంకోసం పోలీసు దర్యాప్తుచేయుటలో, తిరుత్తని వాస్తవ్యుడు ఎస్. చంద్రశేఖరు అనునతడు పాక్కంపల్ల గ్రామంలో నగలయాచారంతోసహా పట్టుబడ్డాడు. అతనిని అరెస్టుచేసి కేసుపెట్టారు.

* * *

మద్యనిషేధపు కేసులు

గూడూరుకోర్టు సమీపంలో రోడ్డు పై వస్తుండిన ఒక జట్కాబండిని అనుమానంపై తనిఖీచేయగా, సుమారు రెండు గ్యాలనుల కాపుడుసారాయిని మోటారుట్యూబులో తెస్తుండగా బండి గుర్రములతోసహా పట్టుకొని, చెన్నూరు వాస్తవ్యులు వీరాసి ఎల్లయ్యను, పేట మహబూబీలను అరెస్టుచేసి కేసుపెట్టగా, గూడూరు పబ్లిక్ మేజస్ట్రేట్ విచారించి, ముద్దాయిలకు మూడునెలల కైదు శిక్ష విధిస్తూ గుర్రము జట్కాబండి ప్రభుత్వ పరమనుపట్లు తీర్పునిచ్చారు.

వీరారెడ్డిపల్లెలో మహమ్మద్ నిస్సార్ యింటిని పోలీసు సోదాచేసి, 4 డబ్బాలలో సారాయిని, యిర్తెడి మనిషిని పట్టుకున్నారు. కేసుజరుగుతున్నది.

* * *

కాటకమార్కెట్ జూదం

ఈ నెల 8 తేది సాయంత్రం వీరారెడ్డిపల్లెలోని చిల్లర దుకాణస్తుడు, కె. వెంకటార్యయ్య కాటకమార్కెట్ జూదంచీట్లు వ్రాస్తుండగా వారిని, ఆజూదంలో పాల్గొన్న మహమ్మద్ మాలిక్‌ను గూడూరు పోలీసు అరెస్టుచేసి కేసుపెట్టారు.

— —

గూడూరు నాటకకళా మహోత్సవములు

24 తేది శ్రీ వి. యస్. రెడ్డిగారిచే ప్రారంభోత్సవం

గూడూరు సంస్కృతి సమ్మేళనం వారి చతుర్థ వార్షిక నాటక కళా మహోత్సవములు ఈ నెల 24 నుండి 28 వరకు జరుగనున్నవి. 24తేది సా. 6-30 గంటలకు ప్రఖ్యాత సినిమాదర్శకులు శ్రీ వి. యస్. రెడ్డిగారు ప్రారంభోత్సవం గావించెదరు. 25 తేది నార్ల, తాపి, రంగస్వామి అయ్యంగారు, లింగమూర్తి గారల ఉపన్యాసములున్నవి. ఆయిదు రోజులూ సాయంకాలం ఉపన్యాసములు, రాత్రి నాటక ప్రదర్శనములున్నవి



ముడిఫిల్మ్ సరఫరా

—తరుగా శ్రీ నాగిరెడ్డిగారి విజ్ఞప్తి

విజయా ప్రొడక్షన్స్ అధిపతి శ్రీ బి. నాగిరెడ్డిగారు యీ వారం పత్రికా విలేకరుల గోష్ఠిలో దక్షిణభారత చలనచిత్ర పరిశ్రమాభివృద్ధిని వివరించి దీనికి కావలసిన ముడిఫిల్మ్ సరఫరా అవసరాన్ని నిరూపించారు.

సినిమా ప్రదర్శనశాలలు 1504 నుండి 2285 కు పెరిగాయనీ, వీటిలో టూరింగ్ సినిమాలు 800 వున్నాయనీ, స్టూడియోలు 28 దాకా పెరిగాయన్నారు. వీటిలో పనిచేస్తున్న రూపాయల పెట్టుబడులుకలవనీ, ఇందులో 9 వేల మంది పనిచేస్తున్నారన్నారనీ; అలాగే సినిమా ప్రదర్శన విభాగంలో 45 కోట్ల పెట్టుబడులు కలవనీ, దాదాపు 50 వేల మందికి యిది జీవనోపాధి కల్పిస్తుందని అన్నారు. 260 డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు కలవనీ, వాటిలో 25 కోట్ల పెట్టుబడివుండి, ఐదారు వేల మంది పనిచేస్తున్నారన్నారు. దాదాపు 65 వేలమందికి, (నటులు, రచయితలు, గాయకులు గాక) జీవనాధారంగావుంటూ 80 కోట్ల రూపాయల పెట్టుబడితో వ్యాపారంపాగించే ఫిలింపరిశ్రమ సవ్యంగా నడవడానికి, దీనికి ప్రాణతుల్యమైన ముడిఫిల్మ్ దిగుమతిపై కోత పెట్టి దెబ్బతీయవద్దని శ్రీ నాగిరెడ్డిగారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఇప్పుడు ఓవైక్ జనరల్ లైబ్రరీకింద తెచ్చుకొనే సరకుల జాబితాలోంది, ముడిఫిల్మును తీసివేయడంలో చలనచిత్ర పరిశ్రమలో విషమపరిస్థితి ఏర్పడిందనీ, నుదాగ్రస్తులుగా తయారౌతున్న 200 చిత్రాల శాలలకు నిర్మాతలకు యిదొక పెద్ద సమస్య అయికూర్చున్నదన్నారు శ్రీ నాగిరెడ్డిగారు. పాశ్చాత్యమైనన్ని విధాల ఫిలిముఖర్చు తగ్గించి, చిత్రాలనిడివి 15 వేలకు మించరాదని ఒప్పందం చేసుకొని, హాదుపుకేయడానికి మార్గాలు నిర్ణయించుకొని అమలుజరుపుతున్నారని చెప్పారు. ఇవన్నీ చేసుకున్నప్పటికీ, 12 చిత్రాల నిర్మాణం పూర్తయి విడుదలకు సిద్ధంగా వున్నా, ఆ చిత్రాలకు ప్రేక్షకులు తీయించడానికి ఫిలిం కొనకపోవడమనీ, నిర్మాతలూ, థియేటరు యజమానులూ ఎటూ పాలుపోని స్థితిలోవున్నారనీ, అందువల్ల ప్రభుత్వం వెంటనే యీ సమస్యను పరిష్కరించేమార్గం చూడాలనీ, తక్షణం నూటికి 40 వంతులు ముడిఫిల్మ్ దిగుమతి కోటాను రద్దుచెయ్యనన్నా చెయ్యాలనీ లేదా ప్రభుత్వ వాణిజ్యసంస్థ ద్వారా 'రూపాయప్రాంతం' నుండి అవసరమైన ముడిఫిల్మ్‌మును తెప్పించి పరఫరా చేయనన్నా చేయాలని శ్రీ నాగిరెడ్డిగారు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

ఇంతేకాక, యీ కోతవ్యాపారం ప్రభుత్వానికి కలసివచ్చే విదేశీ మారకం నూరుశాతములలో పావలా మటుకేవన్నారు శ్రీ నాగిరెడ్డిగారు.

దక్షిణభారత ఫిలిం వాణిజ్యమండలి ఉపాధ్యక్షుడు శ్రీ వి. రామయ్య మాట్లాడుతూ, ఉత్తరాది నిర్మాతలను యిబ్బందిపెట్టి, వారి

—రేపటి 13 కేతీలో

జమీందారైతు
సంవత్సరాంతందా రూ 10-0-0
అర్ధ సంవత్సరానికి రూ 5-0-0
విడి ప్రతి 0 3-0

వెల్గాము వలబ్భట్లు

విమర్శకుడు

ఆత్మకూరు ఉపఎన్నిక

శ్రీ గోపాలరెడ్డిగారు రాజీనామా చేయటంలో విలువని వరపాలని కార్యకర్తలు కోరుతున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు రాజీనామాలు ఆమోదించాలని ఆశిస్తున్నారు. అందరూ.

మరి కొందరిదేమంటే, రాజీనామా చేయటంలో విలువని వరపాలి కార్యకర్తల్లో వుండే స్థానాలు. దాని వల్ల పార్టీ పర్యవసానాలేవీ లేకుండా ఉపఎన్నిక వచ్చినట్లయితే ఆ స్థానాన్ని ఎన్నికైనా, యీ కారణాలన్నిటిని పరిశీలించి ఆమోదించటం లేదు. కాని కార్యకర్తలలో ఎన్నిక వచ్చినట్లయితే ఆయుకర్యాల పుట్ట ఎన్నిక రావటం ఖాయమనుకుంటున్నారు. ఎన్నిక రాకుండా ఉండటానికి ప్రధాన కారణాలు ఉన్నట్లు కొందరు అభిప్రాయపడుతున్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఎన్నిక రావటం ఖాయమనుకుంటున్నారు. ఎందుకంటే ఆత్మకూరు నియోజకవర్గంలో ఎన్నిక రావటం ఖాయమనుకుంటున్నారు. ఎందుకంటే ఆత్మకూరు నియోజకవర్గంలో ఎన్నిక రావటం ఖాయమనుకుంటున్నారు.

ఈ విధంగా ఎన్నిక రావటం ఖాయమనుకుంటున్నారు.

★★ వార్తలు - వ్యాఖ్యలు ★★

(4వ పేజీ తరువాయి)

ఒరిస్సా రాజకీయాలు

కొందరు ఓట్లు అధికంగా తెచ్చుకున్నా, మహతాబుగారు రాజీనామా చేయుదురని ఆశించి, హైకమాండు ఎంతో ప్రశంసనీయంగా వ్యవహరించింది. రాజ్యాంగరీత్యా కాంగ్రెస్ మంత్రివర్గం రాజీనామా చేయవలసిన అవసరం లేదు. కాని గతవారం మేము చెప్పినట్లు కాంగ్రెసును బలపరుస్తున్న సభ్యులందరూ, కాంగ్రెస్ వాదులు కారు; వారిలో ఆదర్శ సామ్యత లేదు. అవకాశవాదంగా, అటు యిటు మారే సభ్యులతో కూడివున్నది కాంగ్రెస్ పార్టీ. ఈ అస్థిమిత బలంతో అధికారాన్ని నిల్పుకొనుటకు అక్రమ చర్యలకు ఒడిగట్టవలసిరావచ్చు. ఈ పరిస్థితి అవినీతికి దారితీయవచ్చు. శాసనసభ సమావేశానికి ముందు ప్రతిపక్ష సభ్యులను అరెస్టుచేయించడమే యిందుకు నిదర్శనం. ఎట్లయితేనేమి కాంగ్రెస్ హైకమాండు ఆదర్శమైన చర్య జరిపింది. ప్రజాస్వామ్యము, సత్పరిపాలనయెడల కాంగ్రెస్ నాయకుల శ్రద్ధకు ఒరిస్సా సంఘటన ఒక నిదర్శనం.

కాని బలంలేని ప్రతిపక్షాలకు ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశమివ్వడం, ఆరాష్ట్ర రాజకీయాలు మరింత కలుషితమగుటకు దోహదమిస్తుందే గాని, నేటి ప్రతిష్టంభనకు సక్రమ పరిష్కారమార్గం కాజాలదు. మూడు పార్టీలు కలసినా, అవసరమైన సంఖ్యకూడా లేనప్పుడు, ప్రతిపక్షాలకు వ్యవధినివ్వడంలో, శాసనసభ్యులు ప్రలోభపెట్టబడుటకు అవకాశమిచ్చినట్లవుతుంది. అందువల్ల శాసనసభను రద్దుచేసి, రాష్ట్రపాలనను రాష్ట్రపతి తీసుకొని, ఎన్నికలు జరిపి, రాజకీయ సుస్థిరత కలుగజేయుట సముచితం.

మైసూరు మార్పు

మైసూరులో నాయకత్వం మార్పు ఆశ్చర్యం కల్గించింది. పంటకాల సేకరణను నిషేధించి, అవిశ్వాస తీర్మానాలు పెట్టకూడదని శాసించి, నాయకత్వంలో తరచు మార్పు రాకూడదని ప్రకటించిన హైకమాండు ధోరణిజూచి మైసూరులో యింత తొందరలో మార్పుంటుందని రాజకీయజ్ఞులెవ్వరూ వూహించలేదు. కాంగ్రెస్ కార్యదర్శి శ్రీమన్నారాయణ మైసూరుకు పోతున్నారంటే, స్వయంగా విచారించి సర్దుబాటుచేయుటకనుకున్నారుగాని, నాయకత్వంలో మార్పుకని భావించలేదు. ఎట్లయితేనేమి అధికసంఖ్యాకుల అభిప్రాయానికి తలఒగ్గక తప్పలేదు. దీనినిబట్టి హైకమాండు ఏరాష్ట్రంలో ఏ విధానం అవలంభిస్తుందో, ఏ క్షణంలో ఏ మార్గాన పోతుందో వూహించడం కష్టంగా వున్నది. తిరుగుబాటుదార్లలో పోటీచేసే వ్యక్తి తమకు ప్రతికూలుడు కాకుంటే, నాయకత్వంలో మార్పుకు హైకమాండుకు ఆక్షేపణ వుండదా అనే సంశయం కలుగుతున్నది. మైసూరులో వ్యతిరేకవర్గం వారినుండి హనుమంతయ్య పోటీవారిని నాయకుడుగా చేయుమనే సూచనవచ్చినతర్వాతనే, నిజలింగప్ప నిష్క్రమణకు, జెట్టి ఎన్నికకు సమ్మతించారనే వదంతి వున్నది. ఇది యదార్థమైతే మాత్రం విమర్శనీయం. హైకమాండు విధానం తమ అభిమాన దురభిమానాలతోగాక రాష్ట్రాలలో కాంగ్రెస్ ఐక్యతకు దోహదమిచ్చే విధంగా వుండవలెను. అదీగాక కేవలం ఎన్నికద్వారా నాయకత్వాన్ని మార్పుచేయడంతో హైకమాండు బాధ్యత తీరిపోతుందనుకోవడం పొరపాటు. అన్నివర్గాలవారిని చేర్చి, అభిప్రాయభేదాలకు కారణాలు సమక్షంలో విచారించి, ఒకరిపట్ల ఒకరికున్న అపోహలు తొలగించి, సమైక్యత సాధించడం అవసరం. అంతేగాక మంత్రివర్గంలో ఏ ఒక వర్గంవారు విస్మరింపబడకుండా చూడడంకూడా ముఖ్యం.

వార్తలు

● ఖైబర్ విచారణలో ఆరోపణలు ఆధారరహితమైనవని తేలినా, వున్న వ్యతిరేకతనుబట్టి తంబాలు ముఖ్యమంత్రి కైరాన్ను పదవినుండి తప్పుకోమంటున్నది హైకమాండు. మాజీకేంద్రమంత్రి బలదేవసింగు వీరిస్థానంలో ముఖ్యమంత్రి కావచ్చునని అంటున్నారు.

● మూడు మాసాలనుండి జరుగుతున్న పార్లమెంటు సమావేశాలు 9 తేది వాయిదా పడినవి. తిరుగా ఆగష్టులో జరుగుతుందట.

● మరణశిక్షను రద్దుచేస్తానని లోక్ ప్రభుత్వం తీర్మానించింది! ఇది ప్రయోగాత్మకంగా మూడేళ్లు అమలు జరుపబడుతుంది.

● ప్రజాసోషలిస్టులు (19), యునైటెడ్ ప్రొగ్రెసివ్ గ్రూప్ (14), గణతంత్ర పరిషత్తు (7) – యీ మూడు పార్టీలకు చెందిన పార్లమెంటు సభ్యులు 40 మంది, కృపలానీ నాయకుడుగా, క్రొత్త పార్టీగా ఏర్పడ్డారు. ఇక పదిమంది చేరితే ప్రతిపక్షంగా యిది గుర్తింపబడగలదు. కాని సంస్థానాధీశులు, అవకాశవాదులతో చేరిన యీ పార్టీ సోషలిష్టు ధ్యేయాన్ని ఏవిధంగా సాధిస్తుందో మరి!

● ఆంధ్ర ఎలక్ట్రిసిటీశాఖ ఛీఫ్ యింజనీరు శ్రీ టి. ఆర్. సోమయాజులుగారు 13 తేది హృదయచలనమాగిపోయి మరణించారు. విద్యుచ్ఛక్తి యింత తొందరలో విస్తరించుటకు ప్రతిభాపూర్వకమైన వీరి కృషే కారణమంటారు.

భూ సంస్కరణలు

రూ 5400 లు పరిమితికి కిసాన్ సమ్మేళన సంతృప్తి

గతనెల 28 తేది విజయవాడలో ప్రదేశ్ కిసాన్ సమ్మేళన్ అధ్యక్షులు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతన, ఆంధ్రప్రదేశ్ కిసాన్ సమ్మేళన్ కార్యవర్గ సమావేశం జరిగింది. శ్రీ ఆచార్య రంగా, డాక్టర్ యం. చెన్నారెడ్డి, లక్ష్మన్న, ఓబుల రెడ్డి ప్రభృతులు పాల్గొన్నారు.

రైతాంగాన్ని ఎదుర్కొనుచున్న అనేక ముఖ్యవిషయాలపై, సభ్యులు ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, ప్రవేశపెట్టనున్న భూసంస్కరణల ముసాయిదా స్వభావాలను కూలంకషంగా చర్చించారు. రు.5400/-లకు మించని ఆదాయముండగల భూవసతిగా నిర్ణయించడంపట్ల, కార్యవర్గం సంతృప్తిని ప్రకటించింది. ఆ ఆదాయాన్నుండి [illegible] పాన్ని మినహాయించవలసినదిగా ప్రభుత్వమును కోరుతూ తీర్మానించారు.

భూసంస్కరణల బిల్లు ప్రజాభిప్రాయం కొరకు ప్రకటించినప్పుడు అందులో అవసరమైన మార్పులను నిర్దేశించుటకు శ్రీ ఆర్. వి. సుబ్బారావు బి. ఏ. బి. యల్., శ్రీ యస్. చెన్నారెడ్డి యం. ఏ., శ్రీ వి. వి. రమణ యం. ఏ., డాక్టర్ యం. చెన్నారెడ్డి, శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య, శ్రీ వై. వి. కృష్ణయ్య గార్లతో కలసి ఒక ఉపసంఘాన్ని నియమించారు.

అన్నిరకాల
అచ్చుపనులు
జమీన్ రైతు
నెల్లూరు
ఫోన్ : 54

ఆంధ్రభావతరంగాలు

(3 వ పేజీ తరువాయి)

ఈ పరిస్థితులుమాత్రం ఆంధ్రలో యిరువర్గాలమధ్య ఏనాటికైనా సామరస్యం సాధ్యమా? అనే సంశయం రాజకీయవాదులకు కలుగుతున్నది. కాంగ్రెస్ హైకమాండు తన ధోరణిని మార్చుకొని గట్టిగా కృషిచేస్తే తప్ప ఐక్యతకుదరదు. హోంమంత్రి శ్రీ పంత్ ఆంధ్ర పరిస్థితులను కొంతవరకు అవగాహన చేసుకున్నట్లున్నది. వీరైనా పూనుకొని పరిస్థితులను చక్కదిద్ది, ఆంధ్ర కాంగ్రెస్ వాదులలో ఐక్యతను నెలకొల్పుదురుగాకయని కోరుతున్నాము.

★

పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ ఎన్నికలలోకూడా పోటీ తప్పలేదు. నెహ్రూ నాయకుడుగాగల యీ పార్టీలో కూడా పోటీ నివారించలేకపోయారు.

ఆంధ్రుల అనైక్యత, రాష్ట్రహద్దులు కూడా దాటి, ఢిల్లీలోకూడా విజృంభించిందని తెలుస్తున్నది. నెహ్రూ అల్లుడు శ్రీ ఫిరోజ్ గాంధి, పార్టీ కార్యదర్శిత్వానికి రంగాగారి పేరును ప్రతిపాదిస్తే, అందరూ ఏకగ్రీవంగా ఆమోదిస్తే, బలరామరెడ్డి పోటీ ఆంధ్ర సభ్యులు గొణిగారట. కాని వారి మాట అక్కడ చెల్లకపోయింది. ఆట్లనే ఒకమునకు(?) చెందిన బలరామరెడ్డి, శ్రీమతి యశోదరెడ్డిగారలు పోటీపడ్డారు. యశోదరెడ్డిచేత విరమింపజేయుటకు విశ్వప్రయత్నం జేశారని, ఆమె వినలేదని, కడకు రాజ్యసభ సభ్యత్వాన్నుండి బర్తరఫ్ చేయిస్తామనికూడా బెదరించారని, ఆమె యీ గొడవంతా పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హాగారికి మొరపెట్టుకున్నదని తెలుస్తున్నది. కడకు ఎలక్షన్ జరిగితే కార్యవర్గంలో మూడవ సభ్యురాలుగా లిష్టులో వచ్చిందట. సంజీవరెడ్డివర్గం పోరు ఎంత నిరంకుశంగావున్నదో గమనించండి. మనవారు రాష్ట్రంలోనేగాకుండా, బయటకూడా అందరిదృష్టిలో ఎంతగా చులకనవుతున్నారో, ఆంధ్రులకు ఎంత అప్రతిష్ఠ తెస్తున్నారో చూడండి! ఇకనైనా బయట యీ విధంగా తగాదాపడవద్దని వీరిని కోరుతున్నాము.

శస్త్రచికిత్స 45 వేల సంవత్సరాలనుండి వున్నది

శస్త్రచికిత్స యీనాటిదికాదు. మానవునికి తెలిసినంతవరకు మొట్టమొదటి శస్త్రచికిత్స 45 వేల సంవత్సరములక్రిందట జరిగిందట. ఈ విషయం ఆస్మిత్సోనియన్ సంస్థ కాలాన క్యూరేటర్ రాబర్ట్ ఎ టి. జేల్ట్ వెల్లడిపెట్టారు. ఈ సంస్థ శాలూక మ్యూజియంలోని సాందిబార్ మానవుని కపాలాన్ని పరీక్షచేయగా ఒక రాతితో ఆ మనిషిచెయ్యి శస్త్రచికిత్సలో తొలగించబడినట్లు తేలిందట. ఈ శవం ఒక సంవత్సరం క్రిందట ఉత్తర ఇరాక్‌లో ఒక గుహలో దొరికిందట.

గూడూరు డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో

O. S. No. 22 of 1954. E. P. No. 420 of 1957.

బెల్లపు షేక్ షరీఫ్ ... ... —వాది - (D. H. R)

షేక్ దస్తగిరిసాహెబ్ ... . —ప్రతివాది - (I. D)

పై నెంబరు డిక్రీబాకీకిగాను యీక్రింది షెడ్యూలుదాఖలా ఆస్తులను 30–6–58 తేదిన పగలు 11 గంటలనుండి సా॥ 5 గంటలలోపల పై కోర్టు ఆవరణంలో యీలము వేయబడును. గాన యావన్మందికి తెలియజేయడమైనది.

వాదితరపున దాఖలైన షెడ్యూలు:- నెల్లూరు డిస్ట్రిక్టు యిలాకా గూడూరు సబ్ డిస్ట్రిక్టులో చేరిన మంగళపూరు - చెన్నూరు గ్రామములలో ప్రతివాదికి హక్కు-అనుభవముగల స్థిరాస్థి షెడ్యూలు:-

(1) 1 గూడూరు సబ్ రిజిస్ట్రరులో చేరిన మంగళపూరు గ్రామంలో పట్టా నెం 90 రు సర్వే నెం 84 రు మెట్ట యం 3–13 సెంట్లుకు హద్దులు:. [తూ] కాశేసా భూమి [ఉ] బెల్లపు షరీఫ్ భూమి [ప] డిటో [ద] కాల్వ. హక్కు అనుభవ విస్తీర్ణం యం 2–35 సెంట్లు క్రయం రూ. 600/. లు. నామకార్ధ ఆడమానం 7–6–1952 తేది.

(2) (3) డిటో డిటో పట్టా నెం 180 రు సర్వే నెం 46 1/బి రు మాగాణి యం 2–95 సెంట్లకు, పట్టా నెం 183 రు సర్వే నెం 54 2/ఎ రు మాగాణి యం 3–61 సెంట్లకు హద్దులు:. [తూ] పట్టాభిరామిరెడ్డిభూమి [ద] కోటి సారంగయ్య [ప] తోటకాల్వ [ఉ] అప్పయ్య మాన్యంభూమి హక్కు అనుభవ విస్తీర్ణం యం 0–30 సెంట్లు. క్రయం రూ. 800/. లు. నామకార్ధ కౌలు తేది 25–12–48. హక్కు-అనుభవ విస్తీర్ణం యం 0–15 సెంట్లు. క్రయం రూ. 500/- లు. నామకార్ధ ఆడమానం 22–10–57 తేది. మొత్తం:- యం 2–80 సెంట్లు.

(4) డిటో సదరుగ్రామంలో ప్రతివాది యిండ్లు కాలిస్థలమునకు హద్దులు:. [తూ] వుద్దండిబావికి పోవుదారి [ద] వాదిగుమ్మడిదారి [ప] వాది ప్రహారీగోడ కొంతవరకు. కొలంగోడ కొంతవరకు [ఉ] వేమూరి సుబ్బమ్మ ప్రహారీగోడ కొంతవరకు. యీహద్దులలో సుమారు 10 అంకణములు. క్రయం రూ. 100/- లు.

(2) (2) 1 గూడూరు సబ్ రిజిస్ట్రరులో చేరిన చెన్నూరు గ్రామంలో పట్టా నెం 506 రు సర్వే నెం 357/2 రు మాగాణి యం 0–60 సెంట్లుకు, పట్టా నెం 506 రు సర్వే నెం 416/1 రు మాగాణి యం 0–78 సెంట్లుకు హద్దులు:. [తూ] మానెం రెడ్డి రామచంద్రయ్య [ద] జల్లి శంకరయ్య - ఇందుకూరు సుబ్బరామిరెడ్డి వగైరాలభూములు [ప] నాసా సుబ్బరామయ్య [ఉ] కాల్వ. హక్కు-అనుభవ విస్తీర్ణం యం 0–60 సెం. క్రయం రూ. 600/- లు. నామకార్ధ విక్రయం 22–10–57 తేది. హక్కు-అనుభవ విస్తీర్ణం యం 0–78 సెం. మొత్తం: యం 1–38 సెం.

—హుమిడిపూడి దశరథరామయ్య - అడ్వకేట్ - గూడూరు.

★★★★ వస్త్రశిల్పి ★★★★

శ్రీ ఉండేల మాలకొండారెడ్డి

కదనుముఖాన, నీ యనుంగుం
　　గాంతి నిరంతర మూర్తి దుగ్ధముల్
పిదుంచునుండగా, వడుగు
　　చేతలం జేరిచి, రంగులద్ది, నీ
బ్రదుకును మేల్పనిండి వలి
　　పమ్ముగ జేసిన వస్త్రశిల్పి! ఎ
ల్యాది వెల నీ మహాకృతికి?
　　ఆర్ద్రి హృదంజలి యొందుకొప్పునా.

కామినీజనముల కటిపర్వతములపై
　　శ్రేలం సంధ్యా మేఘ మాలికలను,
మదవతీవక్షోజ మదచక్రయుగమా బం
　　ధించి మించెడు బిగి కంచుకములు,
పాండితీశౌండీర్య ధరవద్ర కవి భుజ
　　స్కంధాల మెఱయు దుశ్శాలువలను,
నవభారతాధ్యక్ష భవన శృంగమ్ముపై
　　నిక్కిన మువ్వన్నె టెక్కెయమును,

నీవు నైపేయు తెలినూలు తీవె తుదలఁ
బొడమి, విరిసిన దిరిసెన పూలుకావె
సభ్యమానవ మానసౌష్ట్రవశోభ్య!
కళల గిజిగాఁడ! చేనేత చెలిమికాఁడ!

శరదభ్రి శకలముల్ సాక్షాత్కరించును
　　దూదిపింజలు నీవు దూయునపుడు,
ముదురువన్నెల పాలు పిదికి నట్లనిపించు
　　తెలిదారములు సాగదీయునపుడు,
పలువన్నెపూల శాద్వలము కండ్లకుగట్టు
　　మగ్గాన చీరను మలచునపుడు,
ఇంద్రచాపముదించి యిమిడించి నటులుండు
　　అంచులపై రంగు లద్దునపుడు,

కంచి చేనొన్న శిల్పి కాన్పించు నెదుట
నీవు తంత్రమ్ము చెంగట నిలిచినపుడు
నీదు కెంగేలి వ్రేళుల నిగ్గుసోకి
నూలుపోగులు రతనాల మాలలగును.

నావలో వలిపట్టి వణకు వృద్ధుని జూచి,
　　ఉత్తరీయము జించి యిత్తువీవు,
ప్రజలకై ప్రాణాలు బలియిచ్చిన మహాత్మ
　　మెడను ఖద్దరుమాల ముడి చెరీవు,
గంగిరెద్దులవాని సంగీతమును మెచ్చి,
　　అంగీని నీవె యొసంగుదీవు,
చిన్నారి ముద్దరి సిగ్గుభారముదింప
　　తెలుగు పరోయ్యంట సృష్టింతువీవు,

కరుణతో, భక్తితో, కళానిరతితోడ
—ప్రేమతో సర్వజనుల సేవింతువీవు
నిన్ను దయజూచువాఁడు కన్పింపఁడోఁడు
నిత్యము శ్రమింతువాఁడ! చేనేతసఖుఁడ!

అగ్గిపెట్టిలోన అణగిన చీనిచీ
నాంబరములు నేసితంట తొల్లి!
నేఁడు మాత్రమేమి చేయవా? 'ధశ్యా—' వ
పందుమల్లు, మెచ్చు పరమలంద.

ప్రాణములు లేని యంత్రాల పనిని మెచ్చి
జీవయంత్రము నిను పేదఁ జేతురకట!
కాగితపు బూలపై ప్రాలు కందురీగ
పద్మగంధమ్ము మెచ్చునే పద్మకాలి!

లేయురా! తమ్ముడా! నెఱపట్టు పుట్టాలు
నదకరా! పనివాఁడ! వన్నె చిన్నె లనూలు
పాలీడు నీకరా సంపదకుఁ దలవంచ
పట్టుపురుషులు మెచ్చి పారితోషికమంప
కదుములో కన్నెరలు కలిల ఆలాపించ
మగ్గాన బంగరుల మద్దెలలు మ్రోగింప

తెగిన పోగులు మించుదీగెలై పైకెగసి
మబ్బుచాటున దాగి మాటిమాటికినవ్వ!!
గాలికెరటు తోక నీలిటూ కాశపైు
మిణుగురుచుక్కలతోడ మిలమిలా మెఱసెరా
ఆరగట్టిన చీర ఆరామసీమలై
అలరు గుత్తులతోడ అందాలు చిందెరా.

భారతాంబరము సొంపారు బాందినికేవి
కలయఁ బ్రాకింపరా కనకాంబరశ్రేణి!!
పగలు రాతిరులనే పడుగు పేకలు చేసి
సాంధ్యరాగమ్మునే పరిగంచులుగ దిద్ది
ఆరు ఋతువుల నిగ్గు లందులో జతచేర్చి
కాలమ్ము కేదివ్య చేలమ్ము చేయరా!!
మిల్లువస్త్రాల, పైమెఱుగు, మెచ్చెడువారలు
నీ బ్రతుకు గుడిసెపై నిప్పులను విసరినా
వెలవబోకుము అంత్యవిజయమ్ము నీదెరా
చెదరిపోయిన లేత హృదయ తంతులు చేర్చి
పనుపూర్పరా విశ్వ సౌహార్ద వసనము!!

గ్రంథ సమీక్ష ★★★★

" కాశ్మీరము "

రచయిత: శ్రీ యడ్లపల్లి దేవయ్య చౌదరి. వెల: ఒక్కరూపాయి - ప్రతులకు: రచయిత పేర నిడుబ్రోలు (గుంటూరుజిల్లా)కు వ్రాయవలెను.

భారతమాత తలపై తళతళలాడే ముత్యాల మేల్మకుటం హిమాలయ పర్వతశ్రేణి. ఆ మేల్మకుటంలో మిసిమిచిమ్మే చక్కని సిగపూవుబంతి కాశ్మీరము. ఆపూవుబంతి విరజిమ్మే మకరందాన్ని, పరిమళాన్ని, పరాగాన్ని అనుభవించి, ఆనందించే ఉత్కంఠతో కోడెతుమ్మెదలు, కజ్జగాడ్పులు భారత భూమి నలుమూలలనుండి నేడు ప్రబలంగా బయల్దేరడం మనం పరికిస్తున్నాము. అట్లు బయల్దేరిన రసజ్ఞలోకంలో కవిభృంగమైన శ్రీ దేవయ్యగారొకరు. వారి రెక్కల నంటుకొనివచ్చిన కాశ్మీరమే యీ "కాశ్మీరము".

దేశయాత్రాదృష్టి వేరు. కవితాదృష్టి వేరు. కవియే యాత్రికుడైనపుడు, ప్రకృతి సౌందర్యాన్ని, యథార్థ ప్రజాజీవితాన్ని పర్యటనం కాకుండా వీక్షించి, రససృష్టి చేయుటకు అవకాశం లభిస్తుంది. ఈ రససృష్టి చేయుటకై శ్రీ చౌదరిగారు తమ కాశ్మీర కావ్యములో చాలవరకు ప్రయత్నించారు. కృతకృత్యులైనారనికూడా చెప్పవచ్చును. భారతఖండపు ప్రకృతి సౌందర్య కోశమంతటిని ఒకచోట కుప్పపోసినారో అన్నట్లు ఒప్పారే కాశ్మీర దేశాన్ని మనకు కన్నులకు కట్టినట్లు కవి వర్ణించియున్నాడు.

ఈ దాహరణకు చూడండి:

"ఏ తీగజొంపము దేవతలమురిసి
తెలుపొందునో దాని తెస్తునారు,.........
...ప్రణయసౌందర్య మహిమల బ్రసరింప
జేయుచుండును ప్రకృతి కాశ్మీరమందు."

"రంగులరాణి యా ప్రకృతి
　　రాజిలుచుండు వసంతవేళలఁ"
"చిడిముడిపాటుతో చెపుదు
　　"జీలము" పొలుచునుండు నిండుగఁ"
"పదారు బోనులో, నెక్కి విహారముల్
　　సలుప నిచ్చయగుఁ కవికృతులనీయుఁ

"అది మహాదేవుడు......
　　తపమొనర్చిన పుణ్యభూస్థలమటంచు
　　నమరవాక్కుల స్థలపురాణములుగాటు"
"అదిలో వాద్యలైవచ్చి......
　　తుదకు మ్లేచ్ఛుల పీడచే మరకలైరి
　　జాలిగొల్పెడు కాశ్మీర జాతిప్రజలు"
"అద్భుతగ్రుడ్డి తీసి టులందలు
　　　　తో నెదరొక్కటియగఁ"
"మహలుచునంద్రము కాశ్మీరపు
　　　మానిను లెక్కడు సుందరాంగులై"
"మెఱుగుల బెట్టని జాతిరత్నములు
　　　సుమ్మీ వారలందమ్మునఁ"
"మెలగఁ దూచెడ రమ్యగల్లుకొంకై
　　　మిట్టాడు సైన్యమ్మునఁ"
"వగిషి" వనుల సుపవృత్తిగా జేసి
　　　బ్రదుకుచుంద్రు"
"ఆపట కేవలకోట యత్యధిక మంద్రము"
"సౌఖ్యశ్రీలు, కష్టమ్ములు
　　గలియుంచెట్టి కనంగవచ్చునుగదా
　　　　కాశ్మీరభూమిస్థలిఁ"
"నానాయిలు తీర్చిదిద్దగల
　　　సోమరులచ్చట లేరు చూడగఁ"

రమణీయమూలైన పై పద్య ఖండికలలో కాశ్మీరదేశపు భూగోళ ప్రకృతియే కాక, చారిత్రక సాంఘిక ప్రకృతికూడ రసోచితంగా వర్ణింపబడింది.

కాశ్మీర సౌందర్యంలో భాగమై జన్మించి నప్పటికీ కాశ్మీర ప్రజలు ఆ సౌందర్యాన్ని అనుభవించుటలో భాగస్వాములు కాలేక పోతున్నారన్న సత్యాన్ని కవివాణి ప్రతిధ్వనింపజేస్తున్నది.

సహజత్వానికి దూరంగాని కల్పనతో, సత్యానికి సన్నిహితమైన వర్ణనతో నిండి, యిందలి కవితాధార జీలంనదివలె ఉరుకులు తీస్తున్నది. శబ్దసంస్కారం, భావచమత్కారం సమకూర్చడంలో ఇతోధికమైన శ్రద్ధవహించినట్లయితే, యీకవి ఇంకను ఉత్తమమైన కావ్య కాశ్మీర తిలకాలతో ఆంధ్రభారతిని అలంకరించ గలడనుట నిర్వివాదాంశం.

—ఉండేల మాలకొండారెడ్డి.

పంచాంగం

నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

ముహూర్తం

మే నెల 23 తేది మంచి ముహూర్తదినం.

కృత్తిక కార్తె

మే నెల 24 తేదివరకు కృత్తికా కార్తె యుండును.

మేనెల తిధులు

17 శని	చతుర్దశి	రా 9-22 గం. వ.	
18 ఆది ●	అమావాస్య	రా 10-47 గం. వ.	
19 సోమ	జ్యేష్ఠ శుద్ధ పాడ్యమి	రా 11-51 గం. వ.	
20 మంగళ	విదియ	రా 12-31 గం. వ.	
21 బుధ	తదియ	రా 12-42 గం. వ.	
22 గురు	చవితి	రా 12-24 గం. వ.	
23 శుక్ర	పంచమి	రా 11-34 గం. వ.	

అన్నిరకాల పుస్తకాలు, పత్రికలకు
జనతా బుక్ స్టాల్
ట్రంకురోడ్డు
గూడూరు - నెల్లూరు



1957 లో అమెరికాలో విమానాల రైళ్లు బస్సులు కార్లు అన్ని కలసి మొత్తం 5700 కోట్ల మైళ్లు ప్రయాణంచేసినవట. అంటే 17 కోట్ల జనాభాగల అమెరికాలో, సరాసరి ఒక్కొకరు 3300 మైళ్ళకు పైగా ప్రయాణించినట్లవుతుంది.

నందలూరు డి॥ ము॥ కోర్టులో

O. S. 70 of 55. E. P. 501 of 57.

పచ్చిపులుసు రామయ్య —వాది.
ముద్దా చెంచురెడ్డి —ప్రతివాది.

యీ నెంబరులో ప్రతివాది తా॥ స్థావరాస్థి యీ క్రింద షెడ్యూలు దాఖలా భూములను పై కోర్టువారిచేత 2-6-1958 తేదిన వేలం చేయబడును.

షెడ్యూలు:- కడపడిస్ట్రిక్టు పుల్లంపేట సబ్ డిస్ట్రిక్టులో చేరిన మన్నూరు గ్రామ పొలంలో ప్రతివాది తా॥ జమీనులకు నెంబరువారివివరం:

(1) బాటువారి డి. సె. కె. యు. ట్లు. తరం
　పట్టాకుళం 550　0-52 3-7-0
　ఇందులో వుండే మామిడిచెట్లుసహా.
(2) పట్టాకుళం 521　2-60 17-4-0
　ఇందులోవుండే చీనినిమ్మ చెట్లున్నూ, యిందుకు ఆధారముగా వుండే యిదే నెంబరులో బావిలో పూర్తి హక్కున్నూ.
(3) పట్టాకుళం 127 (3) పైకి 0-25 0-2-0
　ఇందుకు చెక్కుబంది [తూ] కటారు కొండారెడ్డి భూమి [ద] ధర్మకాలిదారి [ప] పట్టా వెంకయ్యభూమి [ఉ] కటారు వెంకటరెడ్డిభూమి
(4) పట్టాకుళంన్సీ 405 (3) 1-71 1-11-0
　యిందులో వుండే మామిడిచెట్లు ఇందుకు ఆధారంగావుండే యీ నెంబరులో బావిలో పూర్తి హక్కున్నూ.

—సి. సూర్యనారాయణయ్య - వకీలు.

సంతృప్తిని సౌందర్యాన్నీ
రెంటినీ ఇవ్వగలరు



గుండాల వెంకటసుబ్బారెడ్డి అండ్ సన్సు
నగల వర్తకులు
చిన్నబజారు — నెల్లూరు

పల్లెలు

బ్రాహ్మణకొక్కిలలో హైస్కూలు నెలకొల్పాలి

జూనియర్ రెడ్‌క్రాస్ పంపుమువారు 5 నుండి 7 తేదివరకు క్రీడోత్సవములు జరిపారు. చుట్టుపక్కల గ్రామములనుండి వందమంది బాలబాలికలు యిందు పాల్గొన్నారు. ఆటలందేగాక, బుట్టకథ చెప్పడంలోగూడా పోటీజరిగింది. బహుమతి ప్రదానోత్సవం స్పెషల్ జిల్లా విద్యాధికారి శ్రీ యస్. వెంకటరాజాగారి అధ్యక్షతన ప్రారంభమైంది. కన్వీనరు శ్రీ వావిలాల లక్ష్మీనరసింహంగారు క్రీడోత్సవాలలో తమకొచ్చిన సహాయాన్ని వివరించి కృతజ్ఞత తెలిపారు. జిల్లా బాలభటసంఘ కార్యదర్శి శ్రీ కె. యస్. సుందరరాజారావుగారు ఆటలవిలువ, జూనియర్ రెడ్‌క్రాస్ చేస్తున్న సేవలను వివరించారు. కావలి హైస్కూలు తెలుగుపండితులు శ్రీ కేసరి సుందరరామశర్మగారు ప్రసంగిస్తూ రెడ్‌క్రాస్ సంఘంవారి కార్యక్రమాన్ని కొనియాడారు. బాలుగు గ్రామాలకు దూరమలియై, ఏ కేల జనాభా, ఉత్సాహవంతులైన ఆసేకమంది యువకులు కలిగిన బ్రాహ్మణక్రాకలో హైస్కూలు లేకపోవడం విచారకరమనివెప్పి, వైసంవత్సరానికి యిచ్చట విద్యారణ్యస్వామి పేరిట హైస్కూలు స్థాపనకు సర్వవిధముల తనిజేయవలసిందిగా కోరారు. శ్రీ కేసరి వెంకటేశయ్యగారు కానన కగ్రామాలతో బ్రాహ్మణక్రాక గ్రామమునకుగల ప్రాముఖ్యతను వివరించారు. వేదధాత్యర్థ విద్యారణ్యస్వామి యీ గ్రామవాసి అని నిరూపించారు. తాసిల్దారు శ్రీ గుంటూరు సుబ్బారాయుడుగారు ముచ్చటిస్తూ, యింటికి ఒక్కరూపాయ చందా వేసుకున్న పదివేలు వస్తుందని, ప్రభుత్వం పదివేలిస్తుందని, యీ హైస్కూలు స్థాపనవలనభమాతుందని అన్నారు. ప్రజలు కృషిచేస్తే తాము సంపూర్ణంగా సహకరించగలమని అధ్యక్షులు శ్రీ వెంకటరాజాగారు హామీ యిచ్చారు.

పిదప ఎలిమెంటరీస్కూలు బాలికలు 'గిరిజాకల్యాణము' నాటకమును, రామదల విద్యార్థులు ఖడ్గతిక్కన చిత్రకథను, బ్రాహ్మణక్రాక అగ్రహారం విద్యార్థులు 'రామదాసు'; సోమవరప్పాడువారు 'వేరాగి' నాటికలను జనరంజకంగా ప్రదర్శించారు. తాసిల్దారు సుబ్బారాయుడుగారు బహుమతులు పంచారు.

—జి. వి. సుబ్బయ్య.

* * *

నరసింహపురం మేళా

వెంకటాచలం సమాజవికాసకేంద్రంవారి ఆస్థానార్యమున, లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవముల సందర్భంలో, మేళా, వ్యవసాయ పశు కుటీర వస్తుప్రదర్శనములు చక్కగా ఏర్పాటుచేయబడినవి.

వ్యవసాయ వస్తుప్రదర్శనశాలకు కానన సభ్యులు శ్రీ ఏ.సి. సుబ్బారెడ్డిగారు ప్రారంభోత్సవంగావించిరి. శ్రీ తిక్కవరపు రామరెడ్డిగారు అధ్యక్షతవహించిరి. మేళాకమిటీ అధ్యక్షులు శ్రీ మోపూరు రామారెడ్డిగారు సాయకులకు, అతిథులకు స్వాగతమిచ్చిరి.

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారుమాట్లాడుతూ, ప్రభుత్వ కానానుగుణంగా ప్రజలు నడచుకున్నపుడు మాత్రమే ఆ గ్రామాలలో అభివృద్ధి సాధ్యమని అన్నారు. తాము కావలి – కనుపూరు కాల్వలకొరకు ప్రయత్నిస్తున్నామని, త్వరలో అవి ఆమోదింపబడవచ్చునని వారన్నారు.

జిల్లా ప్లానింగు ఆఫీసరు శ్రీ వల్లిభాస్థనంగారు మేళా వుద్దేశ్యాలను వివరించి, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల సహకారాన్ని అధ్యర్థించారు. ప్రచారశాఖాధికారి శ్రీ ఎన్. గోపాలకృష్ణమూర్తిగారు రెండవ పంచవర్ష ప్రణాళిక, దాని నమూనాజరుపులలో ప్రజలపాత్రను వివరించిరి.

మేళా మూడురోజులు పగలు ఆటల పోటీలు, రాత్రి వినోదప్రదర్శనాలు జరిగినవి. చివరిరోజు ప్లానింగు ఆఫీసరుగారు బహుమతులు పంచారు. వి. డి. ఓ. శ్రీ నాగభూషణరావుగారి వందనసమర్పణంతో కార్యక్రమం ముగిసింది.

* * *

ఉలవపాడు వార్షికోత్సవం

హైస్కూలు వార్షికోత్సవం, డాక్టరు యం. వి. కృష్ణారెడ్డిగారి అధ్యక్షతన వైభవంగా జరిగింది. కావలి బాలికల ఆంగ్లోపాధ్యాయులు శ్రీ యం. మాధవరావుగారు విద్యాసంస్కరణావశ్యకతనుగూర్చి ఉపన్యసించారు. వక్తృత్వ, వ్యాయామ క్రీడాదికములలో నెగ్గినవారికి, నెల్లూరు వైద్యులు డాక్టరు శ్రీనివాసరావుగారు బహుమతులు పంచిరి. పాఠశాలాభివృద్ధిలో ఎక్కువ శ్రద్ధవహించవలసిందిగా గ్రామస్థులను కోరుతూ హెడ్మాస్టరు ధన్యవాదాలర్పించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు కలసి వినోద, విచిత్ర, నాటకప్రదర్శనలను రమ్యంగా ప్రదర్శించారు. —పి.సి. శర్మ.

* * *

వాకాడు పారిశ్రామిక పాఠశాలకు ప్రథమ విరాళం

ఇటీవల జరిగిన హరిజన విద్యార్థి పుద్ధారక పంపు 20వ వార్షికోత్సవానికి విచ్చేసిన జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఆర్. మోహనరామరెడ్డిగారు మా పంస్థలను దర్శించి, వాటి ఆదర్శ నిర్వహణకు ఎంతో ఆనందపడి, రు. 5 లు విరాళమివ్వగా, దానిని మేము స్థాపించబోవు పారిశ్రామిక విద్యాలయానికి పరిగమ విరాళంగా కృతజ్ఞతతో స్వీకరించాము. మోహనరామరెడ్డిగారి ఔదార్యం మా వుత్సాహాన్ని ద్విగుణీకృత మొనర్చగలదు. వారికి మా హృదయపూర్వక ధన్యవాదములు.

—పుద్ధారక పంఘం.

* * *

ఆత్మకూరు మహర్జీ

శ్రీ జి. సి. కొండయ్య, చందశేఖరరెడ్డి ప్రభృతులు జమాబంది సందర్భంలో, డిప్టీ కలెక్టరుగారికి 7 తేది ఒక మహర్జీని సమర్పించారు. ఆత్మకూరు తాలూకాలో ఏ ఒక్క చెరువు ఎనిమిదిమాసాలు నీటి సప్లయి నిగ్యారంటీ యివ్వలేదని, ఏ చెరువుకు నీటి కాల్వ సప్లయిలేదని, వెన్ననుండి తవ్వినకాల్వ లంటే అవి రైతులు తవ్వుకున్నవేనని యిట్టి పరిస్థితులలో మెట్టతాలూకాయైన ఆత్మకూరులో మాగాణిభూములపై నీటి తీరువను పెంచడం న్యాయంగాదని ఆ మహర్జీలో తెల్పబడింది.

—సి. రంగారావు

శ్రీమద్రామాయణము

(2వ పేజీ కొనవ)

యున్నది. మహోన్నతమైన ఈ ఆందాలజరిలో కష్టములవెడి అల్లకల్లోలమైన మహాంబుధిని చిక్కుకొనియు నిజప్రేమచే నిశ్చలముగా నుండుటచే ఈమె తప్పక రాముని కట్టుంపు దేవియే. ఇట్టి మహాపతివ్రతయైన భార్యకను కనే రామాదట్లు విలపించుచు బాలసు కారణములచే దహింపబడుదు చున్నాడు. ఆశ్రిత యైన సీత ఆపదల చిక్కుకొని వనదుఃఖ భారముచేతను, ఆమెకు సంధించిన పరాభవమునకు కలిగిన ఉగ్రమైన కోపముచేతను, తనకర్ణ శరీరముగానుండిన అర్ధాంగి అగుపడక పోయేసరికి రాయను వ్యసనముచేతను, తపసు భోగపతిగానున్న ప్రియురాలంతి దూరమయ్యె నను మనోవ్యధచేతను రాముడు చింతా క్రాంతుడగుట సహజమే. ఇంత దివ్య మోహావహసుందరి కనుకనే రాముడు మనపా సీతహృదయమున బంధింపబడియుండుట. సీత

పార్టీలకు ప్రజలు నేర్పిన పాఠం

పంచాయితీ ఎన్నికలలో ఒక్కరూ ఓటు చేయలేదు!

రాంపుర, రాయ్‌పురా అనే గ్రామాలలో ఓటర్లు లేకుండా పంచాయతీ ఎన్నికలు నిర్వహించబడినవి. ఒక్క ఓటరుగూడా వచ్చి ఓటుచేయలేదు. బ్యాలెట్ పెట్టెలు తీసిచూడగా ఖాళీగా వున్నవి. ఈ ఎన్నికలలో కాంగ్రెసు, సోషలిస్టువగైరా పార్టీలన్నీ తమఅభ్యర్థులను నిలిపినవట. రాజకీయాలకు అతీతమైన గ్రామ పంచాయతీలలో పార్టీల ప్రమేయం కూడదని గుణపాఠం నేర్పిన ఆ ఓటర్లు అదర్శప్రాయులు.

రాముని హృదయమున నాటుకొనియున్నది. కనుకనే వారు విడువడిన జీవింపఁజాలరు; వియోగమును ధరింపజాలరు; కాని ఇంతవఱకు రాముఁడు ఇట్టి సీతనుబాసి జీవించియుండుట మక్కరమే" అని తలంచుచు సీతకు తిరిగి దీక్షతో పీఠీంచుచు ఒక్కఁడే తన హృదయమును పమాద్రలంఘపముగావించి రాము పాదములకు పూజగావించెను.

తరువాత నా వానరశ్రేష్ఠుఁడు రాముని ఆదృష్టమునకు సంతసించి, కొనియాడదగు శీలవతియైన జనకసుతను, గుణశ్రేష్ఠుఁడైన రాముని మనంబున ప్రశంసించి, కొంతతడవు భక్తితోడ ధ్యానించి కండ్లనీరు గ్రమ్మకొనుచుండ సీతారాములఁగూర్చి నిట్లు చింతింప దొడంగెను. "జగదభిరక్షకుఁడయిన రామచంద్రుఁడు మిక్కిలి ఖాగరూకతో చూచుకొనుచున్నను పూజ్యురాలైన సీతకే కదగండ్లు వచ్చినప్పుడు సామాన్యుల సంగతి చెప్పతరమా? ప్రమాదము దప్పించుకొనుట మహాత్ములకు సహితము పశముకాదుగదా? అహా! ఈ పవిత్రమూర్తికొఱకేకదా రావణునితో సమానమైన పరాక్రమముగలిగిన శూరాగ్రేసరుఁడు వాలి సంహరింపఁబడెను; ఈ జీవికొరకేకబంధుని, దండకారణ్యమున భీమవిక్రముఁడగు విరాధుని రాముఁడు వధించెను; జనస్థానమున పదుఁబాలును వేలమంది రాక్షసులు అగ్నిజ్వాలవంటి రాముని కంటమ్ములకు నుతియైరి; ఖరదూషణ త్రిశిరసుల నెల్లనిసెత్తురు రాముని శీఘ్రధాటికి జనస్థాన భూముల పర్వసహించెను. ఈ సీతాదేవి నిమిత్తమే కదా సేను నదీనదముల మగఁడైన మహాసముద్రమును దాఁటివచ్చి ఈ లంకలో ప్రవేశింపఁగలిగితిని. ఈ దివ్యరమణి కొఱకై నిజముగా రాముఁడు జగత్తునంతయుఁ బొరలింపగలఁడు; ధ్వంసముచేయఁగలఁడు. రామునికి త్రైలోక్యాధిపత్యము గొప్పదా, మహాపతివ్రత సీత గొప్పదాయని విచారించిన రామునికి ముజ్జగముల ఏలుబాడియును సీత కలాంశమున సరిపోలదు. సీతకై రాముఁడు త్రిలోకములను ధ్వంసముచేసినను సమంజసమే యని కాపోలుమున్నది," అని రాముని మహిమల ధ్యానించెను. (పరిపూర్ణము)

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము
చింతలూరు.
ఆలమూరు పోస్టు తూర్పుగోదావరి జిల్లా.
ప్రశస్తమైన ఆయుర్వేద ఔషధములు లభించును.
ఆంధ్రప్రదేశమందంతటను బాండీలు ఏజన్సీలు గలవు.
బ్యాంచి: ట్రంకురోడ్. నెల్లూరు.

అశోకా ఫ్లవర్ ఆఫ్ హెవెన్ టాల్కమ్ పౌడర్ & సోప్



గగన కుసుమము వంటి ఈ అపూర్వ సౌందర్యోపకరణములు విజయా కెమికల్స్ వారి సుదీర్ఘ పరిశోధనాఫలితముగా తమకు లభించుచున్నవి. నవీనమైన కెమికల్స్ వల్ల పరిమళద్రవ్యములవల్ల అత్యుత్తమముగా తయారైనవి. వీటిని ఉపయోగం వల్ల మీ సౌందర్యమును ముఖవర్చస్సును ఇనుమడింపజేయును. ఈ ఉపయోగించిన అతిస్వల్పకాలంలోనే ఫల గుణములు మీరు గమనించగలరు.

వేడే వుపయోగింపుడు

విజయా కెమికల్స్-మద్రాసు

స్టాకిస్టులు:- రామా ఏజన్సీస్ — నెల్లూరు.

చేనేత పరిశ్రమకు ప్రభుత్వ ప్రోత్సాహము

కేంద్రవిధానంపై నెల్లూరు సమావేశంలో శ్రీ ప్రగడ కోటయ్య ప్రభృతుల విమర్శ

చేనేతకు చీరెలు, ధోవతులు ప్రత్యేకించాలని ఆనేక రాష్ట్రప్రభుత్వాలు సిఫార్సుజేసినా, ఇండియా ప్రభుత్వం ఆ సూచనను యీనాటికీ అమలుజేయక పోవడంజూస్తే, ఇంకను దేశంలో నిండైన ప్రజాస్వామ్యం రాలేదని చెప్పవలసి వుంటుందని, ఈనెల 8 తేది నెల్లూరులో జరిగిన జిల్లా చేనేత సహకారసంఘాల ప్రతినిధుల మహాసభను ప్రారంభిస్తూ ఆంధ్రరాష్ట్ర చేనేతకాంగ్రెసు కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్యగారు వుద్ఘాటించారు.

ఈ నెల 8 తేది ఓ.ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు భవనంలో, నెల్లూరుజిల్లా చేనేత సహకార సంఘాల ప్రతినిధుల మహాసభ జరిగింది. ఆంధ్రరాష్ట్ర చేనేత కాంగ్రెసు పర్యటన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్యగారు. యల్. ఏ. గారు సభను ప్రారంభించారు. ఆంధ్ర చేనేతసహకార సంఘాధ్యక్షులు శ్రీ ఇనుమర్తి వీరభద్రరావుగారధ్యక్షత వహించారు. ఆంధ్ర రాష్ట్ర చేనేత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కాశిన బసవరాజుగారు, ఆంధ్రచేనేత సహకారసంఘ బిజినెస్ మేనేజరు శ్రీ జి. పున్నయ్య, రీజనల్ మార్కెటింగ్ ఆఫీసర్లు శ్రీయుతులు కె. వి. సుబ్బారావు, వానమంతరావుగారలు, గుంటూళ్లలోని ఆంధ్రసహకార నూలుమిల్లు ఉపాధ్యక్షులు శ్రీ తిరువీధుల రామకృష్ణ, జిల్లా చేనేతకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ తుమ్మలచర్ల రంగయ్య ప్రభృతులు పాల్గొన్నారు.

సభను ప్రారంభిస్తూ, శ్రీ ప్రగడ కోటయ్యగారు ప్రభుత్వ జవిలిపరిశ్రమ విధానాన్ని నిశితంగా విమర్శించారు. సెన్సస్‌పండు స్కీములవల్ల చేనేతపరిశ్రమకు తీరని అపకారం కలుగుతున్నదని చెప్పారు. తమకార్ఖానాలపై రాయితీలు నిలబడడం చేనేత పారిశ్రామికులు సేర్చుకోవాలని కోరారు. చేనేత పరిశ్రమ ప్రతికూలంచే, జవిళి పరిశ్రమలోని, వివిధాంగాల (మిల్లులు, చేనేత పరిశ్రమ)కు సంబంధించి సమన్యాయ విధానం అమలుజరగాలన్నారు. చేనేతకు చీరెలు ధోవతులు ప్రత్యేకించాలని అనేక రాష్ట్రప్రభుత్వాలు కోరివప్పటికీ, ఆ సూచనను యిండియాప్రభుత్వం యీనాటికీ అమలుచేయకపోవడంజూస్తే, దేశంలో నిండైన ప్రజాస్వామ్యం యింకా రాలేదని చెప్పవలసివుంటుందన్నారు.

ప్రభుత్వ నూలుపరిపుష్టి విధానము సహా వివరిస్తూ, తగినంతగా చౌకధరలకు చేనేత పరిశ్రమకు నూలుపరిపుష్టి కావడంలేదన్నారు. ఆంధ్రలోని పదకొండు జిల్లాలలోని 3 లక్షల మగ్గాలకు సరాసరి 30 వేల బేళ్ల నూలు కావలసివుండగా, ఆంధ్రచేనేత సహకారసంఘం 3 వేల బేళ్ల నూలుమాత్రమే కంట్రోలు చేస్తున్నదన్నారు. ఆశించినంతగా గుంటూళ్లు సహకార నూలుమిల్లును పనిచేయించుకోలేకపోయామనీ, అందుకు కారణం మిల్లు యజమానులతో పోటీజేయలేక పోవడమేనని చెప్పారు. ఇండియా ప్రభుత్వంనుండి గుంటూళ్లు నూలుమిల్లుకు యితోధిక సహాయం, ప్రభుత్వ భాగస్వామ్యంద్వారా, రావలసి వున్నదన్నారు. కావలసినంతగా సరైన బడులు లేనందువల్ల, అదనులో చాలగా పరిశ్రమ కొనుగోలుచేసి నిల్వచేసుకోలేక పోతున్నందున, మిల్లు యజమానులతో సహకార నూలుమిల్లులు పోటీకి నిలబడలేక పోతున్నవన్నారు. పరిశ్రమ కొనుగోలుమీద నూటికి రెండుశాతాన్ను, వుత్పత్తి అయిననూలు విక్రయంమీద కొంత అమ్మకంపన్ను విధించడం, రవాణా చార్జీలవల్ల సహకార నూలుమిల్లుల నూలు భారమైన ప్రియంవాతున్నదన్నారు.

తర్వాత శ్రీ యినుమర్తి వీరభద్రరావు, శ్రీ గంజి పున్నయ్యగారలు, సెన్సస్‌పండు స్కీము పోకార్యాలు, చేనేత సహకారసంఘాల పనుస్యలగురించి మాట్లాడారు.

చేనేత పరిశ్రమపరిపుష్టిచేసే నూలును, అమ్మకం పన్నునుండి మినహాయించాలనీ; ధోవతుల చీరెల వుత్పత్తిని చేనేతకు రిజర్వు చేయాలనీ; చేనేత సహకారసంఘాలకు పెట్టుబడులను సమకూర్చుటకు, త్వరలో ఒక సహకార ఫైనాన్సింగ్ సంస్థను నెలకొల్పాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

చీరాల సహకారనూలుమిల్లుకు రు. 15 వేల వాటాలు తీసుకొనుటకు నెల్లూరుజిల్లా చేనేత సహకారసంఘాల అధ్యక్షులు హామీ యిచ్చారు.

శ్రీ కోటయ్య ప్రభృతులు, కోవూరు, యినమడుగు, ఊటుకూరు, అలగానిపాడు, వెంకటగిరి సొసైటీలను సందర్శించి వచ్చారు.

శ్రీయుతులు ప్రగడ కోటయ్య, ఇనుమర్తి వీరభద్రరావు, కొత్తగా గుంటూళ్లు నూలుమిల్లు ఉపాధ్యక్షులుగా ఎన్నికైన తిరువీధుల రామకృష్ణ, శ్రీ జి. పున్నయ్య శ్రీ కాశిన బసవరాజు ప్రభృతుల గౌరవార్థం సాయంత్రం చేనేత సహకారసంఘాల ప్రతినిధులు అల్పాహారవిందు జేశారు. —మా. వి.

అభినవ తిక్కన, వెంకటకృష్ణశర్మ గార్ల సన్మానం

రామానుజులరెడ్డిగారి విజ్ఞప్తి

శ్రీ బూదూరు రామానుజులరెడ్డిగారు యిక్రింది విజ్ఞప్తి జేస్తున్నారు:

గాంధీమహాత్ముని ఆస్థానకవియని, అభినవ తిక్కనయని ప్రసిద్ధివడసిన గుంటూరుజిల్లా, అప్పికట్ల వాస్తవ్యులు శ్రీ తుమ్మల సీతారామమూర్తి చౌదరిగారికి పద్మ కాళా సెలలో మదరాసునగరమున కవిసమ్మేళనం జరుపుటకు పెద్దప్రయత్నం జరుగుతున్నది. ఇటీవల శ్రీ పంచాగ్నుల సూర్యనారాయణ అధ్యక్షులుగా; శ్రీ మోటూరు సత్యనారాయణ, శ్రీ నార్ల వెంకటేశ్వరరావు, గోగినేని వెంకటేశ్వరరావుగారలు ఉపాధ్యక్షులుగా; శ్రీ పర్వతనేని బ్రహ్మయ్య, శ్రీ కె. వి. సుబ్బారావులు కార్యదర్శులుగా; శ్రీ యార్లగడ్డ వెంకన్న చౌదరి కోశాధికారిగను; మదరాసులోని పాపిత్యాభిమానులు, కళాకారులు, పట్టణ పతంయులు, పాపిత్యవేత్తలు కొందరు సభ్యులుగా సమ్మానసంఘం ఏర్పడింది. సమ్మానమహోత్సవానికి మదరాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నారు గారధ్యక్షత వహించెదరు.

బహుగ్రంథరచనమువల్లను, గాంధీ పాపిత్యానికి విశిష్ట కావ్యరూపము కల్పించుటద్వారా ఆంధ్రికిచేసినకి చిరపరిచితులైన శ్రీ సీతారామచౌదరిగారికి కవిసమ్మేళనం జరపడం ఆంధ్రుల కర్తవ్యమైవుంది.

ఈ ఉద్యమాన్ని బలపరచుటకు, మిత్రులు, అభిమానులు, కళాకారులు, పారస్వతప్రియుల తినుచేయూతనివ్వడం ధర్మం. కావున సమ్మానసంఘ కార్యదర్శులలో శ్రీ పర్వతనేని బ్రహ్మయ్య, కె. వి. సుబ్బారావులు, తెలుగు పెట్టిపేరి, మదరాసు-1 అడ్రసుకుగాని, కోశాధికారి శ్రీ యార్లగడ్డ వెంకన్నచౌదరి, 19 వాన్‌బోగ్‌రోడ్డు టి. నగర్, మదరాసు-17కు తమ విరాళాలను పంపవలెనని సమ్మాన సంఘం తరపున విజ్ఞప్తి చేస్తున్నాను.

* * *

వే. వెంకటకృష్ణశర్మకు షష్టిపూర్తి సన్మానం

కాళ్వేటినగర సంస్థానాస్థాన పండితులుగా వెలసి, ప్రస్తుతం మదరాసు శ్రీ కన్యకాపరమేశ్వరి ఉన్నత పాఠశాల ప్రధానాంధ్ర పండితులుగావున్న, వుత్తమగ్రంథరచయితలు, తెలుగు వాఙ్మయాభ్యుదయానికి తమ యావజ్జీవితాన్ని అంకితంచేసిన విద్వత్కవిభూషణ శ్రీ వేదము వెంకటకృష్ణశర్మగారికి ఏ బది లోమ్మిది వత్సరాలనిండి, అరువదవ సంవత్సరం వచ్చింది. పలుబడేండ్లుగా, నిర్విరామంగా, మహత్తరమైన పారస్వతసేవ చేస్తున్నారు.

ఈ మహాకవికి ఆంధ్రలోకం ఎంతో ఋణపడివుంది. చాదాపు పన్నెండుగ్రంథాలు ముద్రణమై ప్రశంసల పందుకున్నవి. కొన్ని గ్రంథాలు ముద్రణకావలసి వున్నవి. అవన్నియు అచ్చుకాబడి ఆంధ్రసారస్వత ప్రపంచంలో వెలుగుచూడవలసిన అవసరం ఎంతేని కలదు.

వీరికి షష్టిపూర్తి సమ్మాన మహోత్సవం జరుపవలసిన భాగ్యము సారస్వతాభిమానుల మీద వుంది. ఈ సందర్భంలో, వీరిని ఆస్థానమున తీతిని సమ్మానించుట ఆంధ్రమహాజనుల కర్తవ్యమైవుంది. ఈ ఉద్యమానికి శ్రీ శర్మగారి మిత్రులు, శిష్యులు, ప్రశిష్యులు, తరుచయులు, సారస్వతారాధన తత్పరులు చేయూత నివ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

—



సి. సుబ్బారావు సన్స
(మండలపాత్ర)
బ్రంకురోడ్డు — నెల్లూరు

మా తండ్రిగారు గతించినతర్వాత, నైపాపును నేను యథాప్రకారముగా వర్తకవ్యాపారము చేయుచున్నాను. మా ఖాతాదారులు, అభిమానులు, మా తండ్రిగారిస్నేహితులు వారిఆదరాభిమానములు నాయందు కూడ చూపి ప్రోత్సహించవలసినదిగా కోరుచున్నాను.

—సి. వి. రమణారావు,
ప్రొ॥ సి. సుబ్బారావు పక్ష.

పనిరికలు —
— కామెర్లు
భయపడపనిలేదు
★
డాక్టరు సి. రామయ్యంగారు,
రంగనాయకులపేట — నెల్లూరు.

పిఠాపురం శర్మగారి
తేలుమందు (రిజిష్టర్డ)
15 నిమిషములలో గుణము.
24 బిళ్ళల వీసా రూ. 1-50. ఖర్చులేదు.
తేలుమందు డిపో - తణుకు
పశ్చిమగోదావరిజిల్లా

మిద్దెయిల్లు అమ్మకం
★
నెల్లూరు స్టోహౌసుపేట పప్పులమిద్ది పార్కుకు దక్షిణం వె 6/143 రుగల యిల్లు 40 అంకణములు కట్టుబడి, పైమిద్దిగలది - 120 అంకణములు కాళీగా, బోరుయి, కరంటు వున్నది. అన్ని సౌకర్యములగల యిల్లు అమ్మబడును. ఇంటిలో కొంత భాగమైన అమ్మబడును.

— బెల్లపు రమణయ్య, (ఆదేయింట్లో) శేష
—బెల్లపు వెంకటశేషయ్య,
వకీలుపేట - నెల్లూరు.

గూడూరు డి॥ ము॥ కోర్టులో

S. C. S No. 348 of 1957.

నెల్లూరుపేట కంచరాయతి బోర్డువారు represented by its present executive officer కె. సైదయ్య —వాది.

వర్తమాను మోహనరావు —ప్రతివాది.

ప్రతివాది - వర్తమాను మోహనరావు అనువారికి:- పైనెంబరున వాదినీమీద కంట్రాక్టు కాకివిషయమై దావాతెచ్చినందుకు పైకోర్టు వారు 16-6-1958 తేదికి వాయిదావేసికొన్నారు. గనుక పదరు తేది పనిలో 10 గంటలకు పైకోర్టుకు హాజరై ఆక్షేపణలు వున్నచో తెలుపుకోవలెను.

—సి. రామారావు - వాదిఅడ్వకేటు.

నెల్లూరు సబ్ కోర్టులో

I. P. No. 2 of 1958.

కేసరి వెంకటశేషయ్య —పిటిషనరు.

యస్. వి. రమణారావు —రెస్పాండెంటు

రెస్పాండెంటును ఇన్‌సాల్వెంటుగా డిక్లేర్ చేయమని పిటిషనరు పెట్టిన పిటిషన్ 2-7-58 తేదికి వాయిదావేయబడివున్నది. రెస్పాండెంటుకు ఏమైనా ఆక్షేపణలుంటే అంతకు పైకోర్టుకు హాజరై తెలుపుకోవలెను. లేయెడల పరోక్షముగా తీర్మానించబడును.

—సి. అనిలారాయణమూర్తి - ప్లీడరు

★ శివారెడ్డి పద్యాలు ★

కవిత్రయ వర్ధంతి

భారత పాత్రికస్తృయము
గూడిచిటొకాల్లా గొప్పకొట్లాటా యీ
సారస్వత సైటింగుకు
కారకులెవ్వారో! యపలాక్షయేమిటిదో!

అడుసుతాకుతాము యభిమానమంటేసె,
వినిన కనదేదో మనవికేస్త
సంగ్రహంగ మీరు సైలెంటుగుండాల
మన్యగొ స్పేసేస్తె మండిపోద్ది.

వర్ధమాన సమాజమ్ము వారు కవిత్ర
యమ్ము వర్ధంతి జరిపారు యామహోత్స
వమున పేర్గన్న కవులు విద్వాంసులొచ్చి
పాలుగొన్నారు నెల్లూరు పట్టణమున.

ఆ కవిత్రయమ్ము యారాధ్యదైవాలు
అచ్చ తెల్గుబిడ్డ అందరికును.
వారుబుట్టకున్న సారస్వతమెలేదు
సాధువులకు యాంధ్ర సోదరులకు

తిక్కయజ్వగొప్ప తెలిపారు, రొజ్జన్న
శంభుదాసుపటిమ చాటినారు,
విన్నవించినారు వన్నయ్యభక్తి
రచనలు కవులు రచ్చకెక్క.

కవిత్రయాన్ని గూర్చి గాదన్న, యౌనన్న
యుట్టిదన్నశక్తి యెవనికుంది?
యేదిశేశపోతె యీ టొంటిఫోరవర్స
మనకుగిడిచిపోయ్యే మార్గమెట్టి?

పర్వరోగములకు సంజీవిపోతన్న
భాగవతము, స్వామిభవము, మాస్త
వానికల్ల గొప్పవైద్యుండు తిక్కన్న
భారతమ్ము మనకు తారకమ్ము.

ఒకడుకంచదార, వొకడేమొ కలకండ,
వొకడు చెఱకుపాలు వొకరికొకరు
తీసిపోరు నన్నయ, తిక్కన్న, యెఱ్ఱన్న
మజ్జిగాలు మనకు మార్గలోకటె.

భాగవతమునంగ, భారతరామాయ
ణములనంగ మూడు నగలుగలవు
వాటిగంటి తెలుగు వాసంతిసొమ్మైన,
యంబియొకొత్తు తక్కినవియొకొత్తు.

గాంధివంటివారు కలగొచ్చుదేశంలో,
పుట్టవచ్చు నెహ్రూ వోలు ఘనులు,
నన్నయ, ఎఱ్ఱన, తిక్కనల కీడుజోడైన
కవులు యవతరింప గలరొలేదొ!

సాటిలేనిదీ సారస్వతపు సేవ
యొక్కజమ్ముగూర్చి తిక్కవరపు!
పెదాసాకపెట్టి యేటేట కనిపండి
తులకునిత్తు పాతోసికాలు!

విడవలూరు

పేదలో తెచ్చేను పేదల్లో కోరాను
విడవలూరుపరుకు వింతగుంది!
[illegible]
[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]

ఆదీగియిచ్చిదేంది యదిలక్షణముగాదు
దాన శేఖరులకు ధర్మమునకు,
నీ యుదారతకు నేనెంతో హర్షిస్తి,
పెన్నిలుంచిమాకు పేదబల్ల

పార్లమెంటు కాంగ్రెస్‌పార్టీ

మచ్చలేనిమాసి, స్వచ్ఛంద సేవాక
రాయణుండు, తెలుగు రాచబిడ్డ,
రైతుబాంధవుండు రంగన్నకీమధ్య
క్రొత్తగొలువు లీల బత్తెమేల.

చిత్రజగత్

(5 వ పేజీ తరువాయి)

పంతు ఫిలిమును మద్రాసుకు యిమ్మని అడగ డం శముద్దేశ్యం కాదనీ, ఈ పరిశ్రమ పరిమాణాన్ని, యిందులో పెట్టుబడిని, యిక్కడి సమస్యలను లెక్కలోకితీసుకొని, దీనికి కావలసిన ముడిసరుకును సరఫరాచేయ డం అవసరమన్నారు. శ్రీ యం. జి. రామచంద్రన్, యస్. కృష్ణస్వామి, డి. రామానుజం, డి. వెంకరాజ్ ప్రభృతులుగూడా ప్రస్తుత పరిస్థితులను వివరించారు.

◆ ◆ ◆

కృశ్చేవ్-రాజ్‌కపూర్‌లలో ఎవరు గెలుస్తారు?

రాజకపూర్ చిత్రం 'ఆవారా' కు ఇప్పటికి రష్యాలో 20 లక్షల టిక్కెట్లు కొన్నారట. ఇంకా యీ చిత్రాన్ని చూడడం ఎక్కువవుతున్నది. ఈనాడు రష్యాలో ఓటింగు తీసుకుంటే కృశ్చేవ్-రాజకపూర్‌లలో-రాజ్‌కపూరే గెలుస్తాడేమో!

'ఆవారా' నిర్మాత, దర్శకుడు, నటుడు అయిన రాజకపూర్ పాపులారిటీ తాను స్వయంగా చూచానంటుంది తార కామిని కౌశల్!

◆ ◆ ◆

ఫిల్మిస్తాన్‌వారి చిత్రం నిషేధించబడింది

ఫిల్మిస్తాన్‌వారి చిత్రం 'జానూన్' అను చిత్రాన్ని భారత ప్రభుత్వం నిషేధించింది. లోబిదొంగతనాలు, యితర నేరాలనుచేసే పద్ధతులను చిత్రించిన యీ చిత్రం, ప్రజలను పెడదారి పెడుతుందని ప్రభుత్వం అభిప్రాయపడింది.

సెన్సార్‌వారి విజ్ఞప్తిమేరకు ప్రభుత్వం ఈ చర్య గైకొన్నట్లుంది.

◆ ◆ ◆

మనచిత్రాల విదేశీగిరాకి

అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలలో మన చిత్రాలు గుర్తించబడి, విదేశాలలో గిరాకీకలిగి, విదేశీద్రవ్య సంపాదనా సాధనాలైనవి. మధ్యప్రాచ్యం, పశ్చిమ ఆసియా, తూర్పు యూరోప్ దేశాలలో మన చిత్రాలకు మంచి గిరాకీవున్నది. కాని యింకా పశ్చిమయూరపు, అమెరికా వ్యాపారరంగం లోకి చొచ్చుకొని పోలేకున్నవి. తూర్పు యూరోప్ దేశాలలో-అంటే కమ్యూనిస్టు దేశాలలో చిత్రనిర్మాణము, విడుదల అంతా ప్రభుత్వాలే సాగిస్తాయి. వీరు విదేశీఫిల్ముల కొనేటప్పుడు కొని కాపీలు ప్రింటు తీసుకోవడం అలవాటు. దీనివల్ల విదేశీ చిత్ర నిర్మాతకు రాదగిన ఆదాయంరాదు. అదే చిత్రనిర్మాణం స్వతంత్రంగా జరిగే పశ్చిమ యూరప్, అమెరికాలో అయితే ఎంతో ఆదాయం వస్తుంది. మనచిత్రాలను విదేశీ భాషలలోకి డబ్ చేయడంగాని, మార్పుచేయడంగాని జరగడంలేదు. ఇది విదేశాలలో జరుగవలసివున్నది. దీనికి పెట్టుబడి కావలెను. కావున దీనికవసరమైన ధనసహాయాన్ని నిర్మాతలకుచేసి, చలనచిత్రాలు ప్రధాన ఎగుమతి వస్తువులగునట్లు భారతప్రభుత్వం రోహదమీయవలసి వున్నది.

పై అభిప్రాయాలు రాజకపూర్ బొంబయిలో వాణిజ్య పట్టభద్రుల సభాశేశంలో వెలిబుచ్చారు.

◆ ◆ ◆

మరొక నెల్లూరు సంస్థ

నెల్లూరు వారిది మరొక చిత్రనిర్మాణ సంస్థ వెలసింది. పేరు ఝాన్సీ ప్రొడక్షన్స్. తుంగా గోపాలరెడ్డి వగైరాలు భాగస్వాములు. ఈ గాదివారు రెండుపాటల రికార్డింగు కూడా అయింది. వీరి ప్రథమ చిత్రం పేరు 'జన్మహక్కు'. దర్శకుడు జమీన్ రైతు సినీ పాఠకులకు పరిచితులైన 'మల్లార్'. వి. ఆర్. కాలేజి మేనేజరు శ్రీ తుంగా రమణారెడ్డిగారు దర్శకత్వం భాగస్వాములుగా పని చేస్తారట. ముడి ఫిలిం వచ్చిన మద్రాసులోని ఒక స్టుడియోలో త్వరలో నిర్మాణం ప్రారంభం కాబోతున్నది.

హెచ్చరిక

ఎండలు ఎక్కువగా ఉన్నవి. కావున మా ఔషధాలు సేవించుచుండువారు వారి ప్రదేశాల పరిస్థితులను గమనించి మా ఔషధాలు సేవించుచుండేది లేదా రోహిణీకార్తె వెళ్లేంతవరకు ఔషధాలు మాని, మృగశిర కార్తెలో ప్రారంభించేది.

ఇట్లు - రాయించి మేనేజరు,

రెడ్డి అండ్ కో.,

కాపువీధి — నెల్లూరు

నెల్లూరు శ్రీ వేణుగోపాలస్వామివారి భూములు కౌలుకు టెండర్లు

నెల్లూరు మూలపేటలో శ్రీ వేణుగోపాలస్వామివారి హక్కు-అనుభవంగల యీ క్రింది షెడ్యూలు దాఖలాభూములు 1368 ఫసలీనుండి 1373 ఫసలీవరకు 6 సంవత్సరము లకు కౌలుకు యివ్వబడును. కనుక భూములు కౌలుకు తీసుకొనదలచినవారు సం॥రం 1.కి రొఖం మక్తా యిచ్చునది కనుకరుచూ 30-5-1958 తేది పగలు 10 గంటలవరకు దేవస్థానము ఆఫీసులో మేనేజింగుట్రస్టీగారివద్ద సీల్డు టెండర్లు దాఖలు చేయవలెను. టెండర్లు దాఖలుచేయుకోరినవారు టెండరుతోకూడ యీ క్రింది షెడ్యూలులో ఆయా ప్లాట్లులో నమోదైన సైకము డిపాజిట్టుచేయవలెను. మొత్తం టెండరుదారు ప్రతి1.కి రూ. 200/- లు పంతున ఒకసంవత్సరము రొఖము న్నూ - ట్రస్టీలకు తృప్తికరమైన ఆసామిజామీను 3 రోజులలోపుగా యివ్వవలయును. పై రెండునిర్ణులు తప్పిపోయిన యెడల డిపాజిట్టుమొత్తం కోల్పోవుటయేగాక, తిరిగి టెండరువల్ల ఏదైన నష్టమువచ్చిన, అట్టినష్టమునకు జవాబుదారి అయివున్నారు. మిగిలినవరతులు దేవస్థానఆఫీసులో తెల్సుకొనవచ్చును. పై స్వాములవారికి బాకీలున్న కౌలుదారుల టెండర్లు అంగీకరించబడవు.

పరా: టెండర్లు 30-5-58 తేది ఉదయం 10 గంటలకు తెరువబడును.

షెడ్యూలు

మాగాణి భూములు:-

(1) నెల్లూరు బిట్ II పట్టా నెం 5 రు మాగాణి సర్వే నెం 862 రు యె 6-6 ట్లు మరాలువానిచేను టెండరు డిపాజిట్టు రూ. 790/- లు.

(2) నెల్లూరు బిట్ I పట్టా నెం 392 రు మాగాణి సర్వే 1576/377 రు యె 1-92 ట్లు సర్వే నెం 1576/380 రు యె 0-38 ట్లు. కుల్లు: యె 2-30 ట్లు ఏనుగులవాగు. రూ. 350/-

(3) నెల్లూరు బిట్ I పట్టా నెం 68 రు మాగాణి సర్వే నెం 1576/385 రు యె 3-10 ట్లు సర్వే నెం 1576/386 రు యె 0-12 ట్లు సర్వే నెం 1576/387 రు యె 3-64 ట్లు కుల్లు: యె 6-86 ట్లులో సమిష్టిన యె 1-71½ ట్లు తేరుచేను. టెండరుడిపాజిట్టు రు. 250/-

(4) నెల్లూరు బిట్ II పట్టా నెం 5 రు మాగాణి సర్వే నెం 875/2 రు యె 3-94 సెంట్లు నాగగాజాచేను. టెండరు డిపాజిట్టు రూ. 610/- లు.

(5) నెల్లూరు బిట్ II పట్టా నెం. 392 రు మాగాణి సర్వే నెం. 592 రు యె 3-10 ట్లు సర్వే నెం. 594 రు యె 4-8 ట్లు కుల్లు:- యె 7-18 ట్లు దామెగుంట వానిచేను. టెండరు డిపాజిట్టు రూ. 800/- లు.

(6) నెల్లూరు బిట్ II పట్టా నెం 5 రు మాగాణి సర్వే నెం 832 రు యె 4-90 ట్లు సర్వే నెం 833 రు యె 4-30 ట్లు సర్వే నెం 834 రు యె 4-32 ట్లు. కుల్లు:- యె 13-52 సెంట్లు చవుటచేను. డిపాజిట్టు రూ. 1500/- లు.

(7) నెల్లూరు బిట్ II పట్టా నెం 201 రు సర్వే నెం 581 రు యె 5-58 ట్లు సర్వే నెం 582 రు యె 5-51 సెంట్లు. కుల్లు:- యె 11-9 ట్లు మాలవాడ కొరువుచేను. డిపాజిట్టు రూ. 1350/- లు.

(8) నెల్లూరు బిట్ II పట్టా నెం 5 రు సర్వే 827/బి రు యె 0-83 ట్లు సర్వే 828 రు యె 5-10 ట్లు కుల్లు: యె 5-93 ట్లు కొద్దుపట్టు - తిమ్మక్కయ్య. డిపాజిట్టు రూ. 575/-

మెట్ట భూములు:-

(1) నెల్లూరుబిట్ II పట్టా నెం 5 రు సర్వే నెం 633, 634 రు యె 11-8 ట్లు కోనాయ గుంటను దక్షిణభాగమునవున్న రాజాగారిదిబ్బలు. టెండరుడిపాజిట్టు రూ. 100/- లు.

—శ్రీ వేణుగోపాలస్వామివారి ధర్మకర్తలు.

నెల్లూరు, 15-5-58.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Power Press. 170. Thipparaluvari St. Nellore.